

2లో...

## తిరు కళ్యాణ మహోత్సవాలకు ముస్తాబైన మట్టపల్లి దేవాలయం

- ఈనెల 4న స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం
- తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో హాజరుకానున్న భక్తులు
- భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన పాలకవర్గం


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 02, మే 2023 16 పేజీలు


## పెళ్లి ముహూర్తాలకు.. వేళాయే..!



**నడిగూడెం, ప్రభాతవార్త :** ఏప్రిల్ మాసంలో మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచి పోయాయి. కాగా ఈ నెల 3 నుండి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవే శాలు తదితర శుభ కార్యక్ర మాలు నిర్వహించేందుకు ప్రజలు సమాయాత్తం అయ్యారు. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగో లుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. దీంతో దుకాణాలు కళకళలాడుతున్నాయి.

2 లో..

మంచి రోజులు వచ్చాయంటే ప్రజలు శుభ కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఏ శుభ కార్యం చేపట్టినా ముందుగా విఘ్నేశ్వరుడి పూజతో ప్రారంభిస్తారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా చేపట్టిన కార్యక్రమం నిరి ్వఘ్నంగా పూర్తి కావాలని మంచి ఉద్దేశ్యంతో విఘ్నేశ్వర పూజ చేస్తారు. అందుకే ప్రతి సంవత్స రం హిందువులు జరుపుకునే

**రేపటి నుండి మోగనున్న మేళతాళాలు**

**కొనుగోలుదారులతో దుకాణాలు సందడి**



## దళితులను మోసం చేసిన.. కాంట్రాక్టర్

**తిరుమలగిరి, ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలో దళిత బంధు పథకం లబ్దిదారులు దళారుల చేతిలో మోసపోయారు. ఇదే అదునుగా భావించి అటు దళారులు ఆ గ్రామ నాయకులు కలిసి దళితులను దోచుకున్నారు. ఇదేమిటని అడిగితే వారిని ఇబ్బందికి గురి చేస్తూ బెదిరిస్తున్నారు. అడిగే నాధుడు లేక దళారులు కాంట్రాక్టు నాయకులు కలిసి బాధితులకు దక్కాల్సి సొమ్మును కాజేశారు. పూర్తిస్థాయిలో డబ్బులు దక్కకపో వడంతో ఎదురు చూసి తమకు న్యాయం చేయాలని సోమవారం ఆందోళనకు దిగారు. 2లో...

**నెలలు గడుస్తున్నా పూర్తిగా రాని డబ్బులు**

**దళారుల చేతిలో మోసపోయిన దళితులు**

**న్యాయం చేయాలని**

**బాధితుల మొర**

మాకు వచ్చిన డబ్బులు మాకు దక్కాలి : పల్లెర్ల గోపాల్, తొండ గ్రామం



విచారణ చేస్తాం : ఎంపిడిఓ ఉమేష్





2లో...

## ఆగని వానలు.. తప్పని తిప్పలు..!

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**

ఇటీవల వరుసగా కరుస్తున్న అకాల వర్షాల ప్రకృతి వైపరీత్యం రైతుల కంట కన్నీరు మిగుల్చుతోంది. ఆరుగాలం కష్టం చేసి పండించిన ధాన్యం వర్షకాలం మాదిరిగా రోజు కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవడమే కాక రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. తడిసిన



2లో...

## పోలీస్ గ్రీవెన్స్‌డేతో బాధితులకు,... సత్వర న్యాయం

**ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పి అపూర్వరావు**

**ప్రభాతవార్త-నల్లగొండ**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 20మంది అర్జీదారులతో నేరుగా



2లో...

## ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం

**-ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తున్నామని అంరిన నమ్మించి తాత్కాలిక ఉద్యోగాలను ఇచ్చి వాటిని క్రమబద్దీ కరించకుం డా వారిని క్షభకు గురిచేస్తుందని ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.తమ ఉద్యోగాలను క్రమబద్దీకరిం చాలని కోరుతూ గత నాలుగు రోజులుగా దీక్ష చేస్తున్న నార్కట్‌పల్లి జూనియర్ పంచయితీ కార్యద ర్శుల దీక్షా శిబిరానికి సోమవారం ఆయన హా జరయి వారికి సంఘీ భావాన్ని తెలిపి

## శుభ ముహూర్తాలకు వేళాయే!

(మొదటి పేజీ తరువాయి..)

పండుగల్లో ముందుగా వినాయక చవితి వస్తుంది. విఘ్నేశ్వర నవరాత్రులు అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరుపుకుంటారు. వీధుల్లో, వాడల్లో ఎక్కడ చూసినా విఘే న్వశ్వర విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించి చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారు. శుభ ఫలితాలు పొందుతారు. ఈ క్రమంలోనే శుభకార్యాలు కూడా మంచి రోజుల్లోనే జరుపుకోవడం ఆనవాయితీ. ఆధునిక యుగంలో మంచి రోజులకు శుభ కార్యాలకు మరింత ప్రాధాన్యత పెరిగింది. ఏ చిన్న పనిని ప్రారంభించాలన్నా ముందుగా మంచి రోజు చూసుకుంటారు. వేదపండితులు, పురోహితులు పంచాంగాలలో మంచి రోజులు చూసి చెప్పిన మీదట వారి సూచనల మేరకు ప్రజలు పనులు ప్రారంభిస్తారు. ఈ సం ప్రదాయం ఏళ్ల తరబడి వస్తుంది. ఆధునిక యుగ ంలో మంచి రోజులు చూసుకుని పనులు ప్రారంభి ంచాలనే ఆలోచన ఆచార ం ప్రజల్లో పెరిగిందనడంలో అతిశయోక్తి లేదు. ఏప్రిల్ మాసంలో శుభముహూర్తాలు లేకపోవడంతో ఎన్నో శుభకార్యాలు, పనులు చేపట్టాలనుకున్న వారు నిలిపివేసుకున్నారు. మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ నెల 3 నుండి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవేశాలు తదితర శుభ కార్యక్రమాలు నిర్వహించేందుకు సమాయాత్తం అయ్యారు. మే 3 నుండి రెండు నెలల పాటు మంచి రోజులు ఉండడంతో మేళతాళాలు మోగనున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా శుభకార్యాల సందడి కనిపిస్తుంది. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగోలుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. కొనుగోలుదారులతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. నెల రోజులుగా ముహూర్తాలు లేక పురోహితులు ఖాళీగా ఉంటున్నారు. రేపటి నుండి వారు కూడా శుభ కార్యక్రమాలతో బిజీ కానున్నారు. కొంత మేరకు ఆదాయం కూడా రానుంది. నెల రోజుల క్రితమే కళ్యాణ మండపాలు, భాజాభజంత్రీలు మాట్లాడుకున్నారు. కొంత మేరకు అడ్వాన్స్ కూడా చెల్లించారు. ఇబ ్బంది లేకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. శుభలేఖలతో పాటు శుభకార్యాలకు సంబంధించి కార్డులను ప్రింట్ చేయించే పనుల్లో ఉన్నారు. దీంతో ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌లో రద్దీ పెరిగింది. శుభకార్యక్రమాల సందర్భంగా భోజనాల నిమిత్తం వంట మనుషులను కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. అడ్వాన్స్‌లు కూడా చెల్లించారు. కళ్యాణ మండపాల్లో డెకరేషన్, లైటింగ్ తదితర పనులు చేసే వారిని కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా శుభ కార్యక్రమాల సందడి కనిపిస్తుంది. ఇదిలా ఉండగా జూన్ 19 నుండి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అధిక మాసం రావడంతో ఆగస్టు 18 వరకు ముహూర్తాలు లేవని పురోహితులు, వేదపండితులు పేర్కొన్నారు. తిరిగి ఆగస్టు 19 నుండి మంచి రోజులు వస్తాయి. అందులో శ్రావణ మాసం కావడంతో ఆగస్టు 19 తరువాత శుభకార్యాలు జరుపుకోవచ్చు. ఈ నేపథ్యంలో మే నెల 3వ తేదీ నుండి జూన్ 18 వరకు మాత్రమే మంచి రోజులు ఉండడంతో 45 రోజుల వ్యవధిలో పురోహితులు సూచించిన మంచి రోజులు ఎంచుకుని శుభకార్యాలు జరుపుకోవాలనే దృఢసంకల్పంతో ప్రజలు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ శుభకార్యాలతో పలు వృత్తుల వారు బిజీ కానున్నారు. ఆదాయ వనరులు పెంచుకోనునా న్నరు.

## దళితులను మోసం చేసిన కాంట్రాక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

వివరాల్లోకి వెళ్తే తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన దళితులు దళిత బంధు పథకం కింద మిని డైరీ యూనిట్లలో దళితులకు దక్కాల్సి న పూర్తి డబ్బులు చెందకుండా మధ్య దళారులు కాజేశారని మాకు న్యాయం చేయండని దళితులు వాపోతున్నారు. మండలంలోని తొండ గ్రామంలో దళిత బంధు పథకంలో 13 మంది మిని డైరీ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మిని డైరీ యూనిట్‌లో భాగంగా డైరీ షెడ్ కోసం కేటాయించిన రూ.1,50,000 విలువ గల షెడ్‌ను కేవలం రూ.60 వేలతో ఏర్పాటు చేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు. పాడి గేదెల కోసం పలుమార్లు లబ్దిదారులు కాంట్రాక్టర్‌ను కోరగా ఆంధ్ర ప్రాంతమైన తణుకు తీసుకెళ్లి నాలుగు గేదేలు ఇచ్చి మాతో ఫోటోలు దించుకొని మీకు మిగిలిన గేదేల కోసం డబ్బులు పంపిస్తామని నమ్మబలికి కాంట్రాక్టర్ వర్మ మమ్ముల్ని మోసం చేసి ఇప్పటి వరకు డబ్బులు, గేదేలు ఇవ్వడం లేదని చెప్పారు. దళితులకు దక్కాల్సి న డబ్బులు లబ్దిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మధ్య దళారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై తమకు దక్కాల్సి న డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని వాపోయారు. దళిత బంధు కోసం యాప్ ద్వారా వివరాలు ప్రభుత్వానికి అందించాలని నిబంధన ఉన్నప్పటికి మరి ఇలాంటి మోసాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. మండల కేంద్రంలో జిఎస్‌టిల పేరుతో కిరాణ, చెప్పుల షాప్, స్టీల్ షాపులు కోటేషన్లు ఇచ్చి కోట్లు దండుకున్నారని ఆరోపణలున్నాయి. దళిత బంధు యూనిట్ దారులకు 5 నుండి 7 లక్షల వరకే ముట్టజెప్పి నిలువునా కాజేస్తున్నారని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని అడిగితే పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు. దళిత బంధు లబ్దిదారులు ట్రాక్టర్లు, సెంట్రింగ్ కాంట్రాక్టర్లు లబ్దిదారులకు డబ్బులు పూర్తిగా ఇవ్వకుండా షాపులు, ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు. ఈ దళిత బంధు పథకంపై అధికారు పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి దళారుల ఆటలు సాగుతున్నాయని ఇప్పటికైన అధికారులు స్పందించి దళిత బంధు బాధితులకు రావాల్సి న మొత్తాన్ని ఇప్పించాలని దళితులు అధికారులను మొర పెట్టుకుంటున్నారు.



### మాకు వచ్చిన డబ్బులు మాకు దక్కాలి : పల్లెర్ల గోపాల్, తొండ గ్రామం

ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులకు మిని డైరీ ఫాం ఏర్పాటు కోసం పది లక్షలు మంజూరు చేస్తే మధ్య దళారీలు, కాంట్రాక్టర్ కలిసి నాలుగు లక్షలు ఇచ్చి మిగతావి కాజేశారని వాపోయారు. మా భార్య పల్లెర్ల జానమ్మకు వచ్చిన డబ్బులు మాకు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

### విచారణ చేస్తాం : ఎంపిడిఓ ఉమేష్

తొండ గ్రామంలో దళిత బంధుపైన మధ్య దళారులు మోసం చేసిన విషయం తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని దీనిపైన విచారణ జరుపుతామని తెలిపారు. ఎక్కడ మోసం జరిగిన తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చుని తెలిపారు.

## ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడారు.తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెలో ఆటలాడుకోవాల్సి న చిన్నారులు దీక్షా శిబిరాలలో తమ తల్లిదండ్రులకు న్యాయం చేయానలి కోరడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుతనానికి నిదర్శనం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసి వారి స్థానంలో పంచాయితీ కార్యదర్శులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు.అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఉన్నద విద్యను అభ్యసించి అర్హత పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి సంపాదించిన ఉద్యోగాలకు భద్రలేక వారు పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతమని ఆయన బాధపడ్డారు.అన్ని ప్రభుత్వ పథకాలను రేయింబవల్లు లెక్కచేయకుండా క్షత్రస్థాయిలో నిత్యం అందుబాటులో ఉంటూ విజయవంతంగా పూర్తి చేసిన వీరిపై కనీస గౌరవం కూడా లేకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు.స్థానిక ఎమ్మెల్యేలు చొరవ తీసుకుని వీరి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు.గతంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చాలా మంది చేసిన ఉద్యమాలను అధికరంతో నిర్వీర్యం చేసినట్లు వీరి ఉద్యమాన్ని కూడా దెబ్బ తీయాలని ప్రయత్నం



చేస్తే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.తమ న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేసే ఉద్యమాలకు బిఎస్పీ అండగా ఉండి పూర్తి సహకారం అందిస్తుందని ఆయన అన్నారు.తమ డిమాండ్ల సాధనకు జూనియర్ పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా 4వ రోజు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, మండల జూనియర పంచాయితీ కార్యదర్శులు నరేశ్, వెంకన్న, గీతాంజలి, రాంబాబు, శామ్యూల్, ఆంజనేయులు, సుమలత, స్వరూప, మమత తదితరులు పాల్గొన్నారు.

## తిరు కళ్యాణ మహోత్సవాలకు ముస్తాబైన మట్టపల్లి దేవాలయం

మఠంపల్లి మే 1 ప్రభాతవార్త

పవిత్ర కృష్ణానదీ తీరాన వెలసిన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి దేవాలయం తిరు కళ్యాణ మహోత్స వాలకు ముస్తాబైంది. ఈనెల 3 నుండి 8వ తేదీ వరకు జరగనున్న తిరు కళ్యాణ మహోత్స వాలకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇప ్పటికే అని ్న ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయపాలకవర్గం వారు. తెలంగాణ, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో కృష్ణానదీ తీరాన స్వయంభువుగా వెలసిన శ్రీమట ్టపల్లి లక్ష్మినరసింహస్వామి భక్తుల కోర్కెలు తీరే ్చ కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచిన ఈ దేవాలయానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తిరు కళ్యాణ మహోత్స వాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రతి సంవత్స రం జనవరి నెలలో వైకుంఠ ఏకాదశి ఉత్స వాలు వైశాఖ శుద్ధదశమి, నృసింహజయంతి, స్వామివారి తిరుకళ్యాణ మహోత్స వాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఈనెల 3న బుధవారం రాత్రి నుండి ఈనెల 8వ తేదీ సోమవారం వరకు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం పంచాహ్నికముగా శ్రీలక్ష్మినరసింహస్వామివారి కళ్యాణ మహోత్స వాలు, నిత్య విశేష అర్చ నాదులతో, అఖండ నామసంకీర్తనలతో, పురాణ, హరికథోపన్యాస నృత్య, గాన నాటకాది విశేష కార్య క్రమాలతో ఈ ఉత్స వాలు జరగనున్నాయి. బుధవారం రాత్రి 7 గంటలకు విశ్వక్సే నపూజ, పుణ్య హవచనం, ఆచార్యాది రుత్వి గ్వరణం, రక్షాబంధనం, అఖండ దీపారాధన, మృత్యంగ్రహణ ం, అంకురారోపణము, ధ్వజారోహణం, నవకుంభారోహణం, అగ్నిప్రతిష్టానము తదితర కార్య క్రమాలతో ఉత్స వాలు ఘనంగా ప్రారంభం కానునా ్నయి. 4వ తేదీ గురువారం రాత్రి 12 గంటల నుండి శ్రీస్వామివారి తిరుకళ్యాణ మహోత్స వాలు (తలంబ్రాలు) ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన శ్రీమాన్ బొర్ర వెంకటవాసుదేవాచార్యులు కళ్యాణోత్స వ నిర్వహణ,(యాజ్ఞీకము)చే కళ్యాణతంతు కార్యక్రమం జరగనుంది. ప్రత్యక్ష వ్యాఖ్యాతలుగా బ్రహ్మశ్రీ సోమయాజుల లక్ష్మినర్సి ంహశాస్త్రి, శ్రీకొడవగంటి శ్రీనాథశర్మ, మహాదేవశర్మ(సంస్కృత సోదరులు) వ్యవహరించనున్నారు. కళ్యాణోత్స వాల సందర్భంగా వివిధభక్తి విభావరి కార్యక్రమాలు జరగనున్నాయి. కళ్యాణోత్స వాలను తిలకించేందుకు భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో చలువపందిళ ్లు, మంచినీటి సౌకర్యం , స్నానాలగదులు, అల్పాహారం, స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్ల ఏర్పాటు చేసినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఆలయ ని ర్వహణ అధికారి సిరికొండ నవీన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న వివిధకుల సంఘాలకు చెందిన అన్నదాన సత్రాలు రానున్న భక్తులకు అన్నదాన కార ్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ సిమెంట్ పరి శ్రమల వారు రానున్న భక్తులకు మంచినీటి ఏరా ్పట్లు, మజ్జిగ ప్యాకెట్లు, అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్‌శాఖ వారు ఉత్స వాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ నిర్వహించనున్నారు.

## ఆగని వానలు... తప్పని తిప్పలు ..!

(మొదటి పేజీ తరువాయి..)

ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం మొలకెత్తుతున్నాయి. నేటికి అధికారులు స్పందించి నష్టపోయిన రైతాంగానికి భరోసాగా అంచనా వేసి నష్టపరిహారాన్ని అందేలా చూడాలని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు కాక ఆరబెట్టుకోవడానికి రైతులు సతమతమవుతూ కన్నీరు వలపోస్తున్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేతో బాధితులకు సత్వర న్యాయం

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తివివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలుపైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని, ఎవరైనా కాంట్రాక్ట్ ఉద్యోగాలు, ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అలాగే మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు కూడా రోజురోజుకు ఎక్కువైపోతున్నారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, మీ యొక్క వ్యక్తిగత వివరాలు ఎవ్వరికీ తెలియజేయకుండా గోప్యంగా ఉంచాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల యొక్క ప్రతి ఫార్యదును ఆన్‌లైన్‌లో పొందుపరస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు వ్యతిరేక బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలి

**: టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి**



**పెన్‌పహాడ్, మే 1, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నెల రోజులు అవుతున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలకు తం లించిన రైతుల ధాన్యాన్ని కాంటాలు వేయ కుండా ఇబ్బందులు పెడుతున్నారని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని భక్తళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ బృందంతో కలిసి పరిశీలించి మాట్లాడారు. రైతులు గత 20 రోజుల క్రితం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని మంత్రి జగదీష్‌రెడ్డి చెప్తుంటే బీఆర్ఎస్ క్షేత్రస్థాయి నాయకులు దుర్మార్గపు ఆలోచనలతో ధాన్యం ఆరపెట్టి మ్యాచింగ్ 12 శాతం ఉన్నప్పటికీ వారు కాంగ్రెస్ పార్టీ వారని తూకాలు వేయకుండా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు తెచ్చిన ధాన్యాన్ని మాత్రం మ్యాచింగ్ చూడకుండా వెంటనే కాంటాలు వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో పార్టీలను పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైన చర్య కాదని అధికారులు కూడా అలసత్వం వహించి రైతులను పట్టించుకోకపోవడంతో అకాల వర్షాలతో రైతులు దాన్యం మొలకెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. చరవాణి ద్వారా తాను అధికారులతో మాట్లాడటం జరిగిందని ఈ కొనుగోళ్లు ఈ లాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్లేట్ను ముట్టడిస్తామని తెలిపారు. గ్రామం నుండి మునగాల మండల నెలమర్రి వరకు నక్ష ప్రకారం గతంలో రహదారి ఉండగా మంత్రి అనుచరులు కొందరు ఈ రహదారిని కబ్జా చేయగా వారికి వత్తాసు పలుకుతూ మరి కొందరు నాయకులు అవినీతికి పాల్పడి గ్రామస్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకొస్తున్నామని చర్యలు తీసుకొని ఎడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వం రావు, చింతం వెంకటేశ్వర్లు, తోగరు వెంక టేశ్వర్లు, బెల్లంకొండ శ్రీరాములు, యాట ఉపేందర్, కుందురు వెంకట్‌రెడ్డి, దాచేపల్లి భరత్, జూకూరి అంజయ్య, సలిగంటి రాకేష్, సామ సురేందర్‌రెడ్డి, యస్వంత్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు ఆనాటి నిజాం పాలనకు ఏమాత్రం తేడా లేదు





**సీఎల్పీ నేత భట్టి విక్రమార్కు**

**ఆలేరు, మే 1, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు ఆనాటి నిజాం పాలనకు ఏ మాత్రం తేడా లేదు అని సీఎల్పీ నేత బట్టి విక్రమార్కు అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో బాగంగా ముందుంగా ఆలేరు మున్సిపల్ పరిదిలో కొలనుపాక రోడ్డు టైరు పంచర్ దుకాన్ దారుడు సోమ రమేష్ బట్టికి తన గోడు వినిపించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాకు అన్ని సంక్షేమ పతకాలు అందేవని, కానీ ఇప్పుడు ఏమి అందడం లేదని వాపోయారు. జీవించడం కూడా చాలా కష్టంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తినడానికి తిండి లేక ఆకలి కేకలతో అలవటిస్తున్న ప్రజలను హింసించి వారి సంపదను దోపిడీ ఆనాడు నిజాం రాజు రాజ భవనాలు నిర్మించినట్లుగానే ఈనాడు కేసీఆర్ కూడా రాష్ట్రంలో ప్రజలు సమస్యలతో అల్లాడుతుంటే వారి సమస్యలు పరిష్కరించకుండా తెలంగాణ తలెత్తుకునే విధంగా సెక్రటేరియట్ నిర్మించామని ప్రగల్బాలు పలకకడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**




**మోతె, మే 1, ప్రభాతవార్త:**
చికాగో అమరవీరుల స్పూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీపీఎం పార్టీ, సీఐటీయు ఆధ్వర్యంలో మోతె, రాఘవపురం ఎక్స్‌రోడ్, రాఘవపురం, సిరికొండ, బుర్కా చర్ల గ్రామాల్లో సీపీఎం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో చికాగో నగరంలో 18 గంటల పని విదానాన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల పని కావాలని నాడు చికాగో వీరులు చేసిన పోరాటం ఫలితంగా కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని యేసు, కాంపాటి శ్రీను, నాగం మల్లయ్య, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, రావుల వెంకన్న, రేపాల వెంకన్న, హుస్సేన్, రవిచంద్ర, తిరుపతయ్య, ఒగ్గు సైదులు, దోసపాటి ఈదయ్య, ఎడమ పద్మ, పుష్ప, రంగయ్య, దోసపాటి వెంకన్న, లచ్చిరాం, కక్కిరేణి సత్యనారాయణ, కొండ రాములు, జాన్ వేస్లీ, కొండ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

**ఆలేరు, మే 1, ప్రభాతవార్త:**
ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్ గాందీబవన్‌లో యూనియన్ సభ అద్యక్షులు ప్రకాష్‌గౌడ్ జనగాం ఉపేందర్‌రెడ్డి అద్యక్షతన కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక, కర్షక లోకానికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన హనుమంతరావు చేతుల మీదుగా 36 మంది ఉత్తమ శ్రామిక శక్తి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కార్మికుల కట్టు బానిసత్వానికి నిరసిస్తూ 8 గంటల పని విధానంను గురించి నినాదిస్తూ 1886 మే 1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారని వారి పోరాట ఫలితమే మనం ఈరోజు ఎనిమిది గంటల పనిదినాన్ని అనుభవిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి ఆంధ్రప్రదేష్, మాజీ పీసీసీ అద్యక్షులు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖర్, బాస్కర్‌రెడ్డి, కార్యదర్శి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి: పూల నాగయ్య



**ఆలేరు, మే 1, ప్రభాతవార్త:**
ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి శిబిరానికి శిక్షకులు పూల నాగయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండల కేంద్రంలో గొలనుగొండ గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా యువజన, క్రీడా శాఖ సౌజన్యంతో వాలీబాల్ శిక్షణ శిబిరంను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరం మే 1 నుండి 31 వరకు ఉదయం, సాయంత్రం నిర్వహించబడును, ఇందులో పాల్గొన్న ప్రతి క్రీడాకారులకు ప్రశంస పత్రాలు అందజేస్తామని చెప్పారు.

# ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది: రాజు



**ఆలేరు, మే 1, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం మండల అధ్యక్షులు కర్రె రాజు అన్నారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మామిడాల భాను, ఆడెపు బాలస్వామి, డైరెక్టర్‌లు గవ్వల నర్సింహులు, మల్లేషం, కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల ప్రసాద్‌రెడ్డి,, పత్తి వెంకటేస్, సీసా రాజేస్, ముదిగొండ శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ బిక్షం

**పెన్‌ఫహాడ్, మే 1, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. సోమవారం మండల పరిధిలోని, గాజులమల్కాపురం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని కానీ తెలంగాణ రాష్టం ఏర్పాటు జరిగిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో ప్రజలకు అవసరమైన పథకాలు ప్రవేశపెడుతున్నారని, అదేవిధంగా అందత్వాన్ని నివారించేందుకు ముందు చూపుతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

## పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలి



**డిండి, మే 1, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జేపీఎస్ ఓపిఎస్ కార్యదర్శులు చేపట్టిన దీక్ష సోమవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము నియామకమైన నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నేటిని ప్రభుత్వం తమ సర్వీస్‌ను క్రమబద్ధీకరించకపోవడం అన్యాయం అని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల ప్రోహిబిషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని ప్రభుత్వం ఉద్యోగులతో పాటు మహిళా పంచాయితీ కార్యదర్శుల మెటర్నిటీ కాలాన్ని పొడిగించాలని అర్హులైన సీనియర్ పంచాయితీ కార్యదర్శులకు ప్రమోషన్ కల్పించాలని ప్రస్తుతం ఔట్సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారి సర్వీస్ కాలాన్ని పరిగణించాలని కోరారు. మరణించిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేణు హరి, నాగరాజు, అంజయ్య, నాగేంద్రమ్మ, శిరీష, నవ్య, గీత, గిరి, శ్రీను, వాసు, విప్లవరెడ్డి, రాము, రహీమ్, సూర్య వెంకటేశం, రమేస్, శంకరయ్య, నవీన్, కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి అవిరే అప్పయ్య

**ఆత్మకూర్ఎస్, మే 1, ప్రభాతవార్త:**



చికాగో అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీపీఎం పార్టీ ఆద్వర్యంలో ఏపూర్ గ్రామంలో సీపీఎం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో చికాగో నగరంలో 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల పని విధానం కావాలని నాడు చికాగో వీరులు చేసిన పోరాటం ఫలితంగా కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించడం జరిగిందన్నారు. నేడు దేశంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి వేస్తూ కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్, శాఖ కార్యదర్శి నూకల గిరిప్రసాద్‌రెడ్డి, బిక్షం, ముత్తయ్య, ఎరుకల నాగరాజు, మల్లయ్య, లింగయ్య, నవిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**పెన్‌పహాడ్, మే 1, ప్రభాతవార్త:**



సీఐటీయు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయు హమాలీ సంఘం అధ్యక్షులు ఒగ్గు నాగయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్య మించేది సీఐటీయు మాత్రమే అని అన్నారు. కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని కోరారు. చికాగో నగరంలో 1886వ సంవత్సరంలో 18 గంటల పనిదినాలకు వ్యతిరేకం పోరాడిన కార్మికులు ప్రాణ త్యాగమే నేటి 8 గంటల పని విధానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ క్రిష్ణ, గుంజా వెంకటేశ్వర్లు, దనియాకుల శ్రీనివాస్, ఒగ్గు సైదులు, శ్రీనివాస్, చార్లెస్, రామనర్సయ్య, రాములు, అంజయ్య, ఆనంద్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**మునగాల, మే 1 ప్రభాతవార్త**



ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు పచ్చిపాల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టియుసి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల జైపాల్‌రెడ్డి, బచ్చు అశోక్, కాసర్ల శ్రీనివాసరావు, జానకిరెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**మునగాల, మే 1 ప్రభాతవార్త**



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం ఆధ ్వర్యంలో ఐదు సెంటర్లలో మేడే ఉత్సవాలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాలను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు ఆవిష్కరించారు. పని గంటల విధానం కోసం కార్మికులు పోరాడి తమ హక్కులను సాధించుకున్న రోజునే మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, బచ్చులకూర స్వరాజ్యం, షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, స్టాలిన్‌రెడ్డి, విజయలక్ష్మి, వెంకటాద్రి, ఆరె కృష్ణారెడ్డి, బి. ఉపేందర్, గోపయ్య, గడ్డం వెంకన్న, కిన్నెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మిక సంఘాలు వారి వారి జెండాలను ఆవిష్కరించడంతో పాటు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పలు చోట్ల జెండా ఆవిష్కరించి కార్మికులకు టిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని పలువురు టిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల కార్మికులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు కార్మికులు ఉద్యమించాలి

**కోదాడ టౌన్, మే 1 ప్రభాతవార్త**
హక్కుల సాధనకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్రాస్‌రోడ్డులో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి గజమాల వేసి అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి మున్సిపాలిటీ సమీపంలో గల మరొక ఎన్‌టిఆర్ విగ్రహానికి గజమాల వేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మికులపై ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాన్ని రానున్న ఎన్నికల్లో ఎండగడతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, పిడతల శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్, రాష్ట్ర మాజీ కార్యదర్శి నంబూరి సూర్యం, రాష్ట్ర నాయకులు కోడే వాసు, పిట్టల శోభన్‌బాబు, కొండా సోమయ్య, చాపల శ్రీను, గుండు నాగేశ్వరరావు, ఉన్నం హనుమంతరావు, సాతులూరి గురవయ్య, కొల్లు నర్సయ్య, రేవంత్‌రెడ్డి, ఏటుకూరి సురేష్, సజ్జా రామ్మోహన్, గద్దె మురళి, గుండగాని ఉపేందర్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కెవి ఆధ్వర్యంలో ఘనంగా మేడే

**పెన్‌పహాడ్, మే 1, ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ కెవి ఆద్వర్యంలో సోమవారం మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి గుడపూరి ఉపేందర్ జెండా ఆవిష్కరణ చేశారు.

## వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

**నడిగూడెం, మే 1 ప్రభాతవార్త**
స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో పంచమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. హరే రామ నామ సంకీర్తన, ఏకాహం కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన నాగభూషణం బృందం ఆధ్వర్యంలో ఏకాహం కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు హరే రామ నామ సంకీర్తన శ్లోకాన్ని ఆలపించారు. వార్షికోత్సవ వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వరదాచార్యులు రక్షాబంధనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. 24 గంటల పాటు ఈ ఏకాహం కార్యక్రమం కొనసాగుతు ంది. నేడు వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**నడిగూడెం, మే 1 ప్రభాతవార్త**



మండలంలోని ఎఖ్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కంటి సమస్యలతో ఎంతో మంది భాదపడుతున్న ందున వారందరినీ శిబిరానికి రప్పించి పరీక్షలు చేయించాలన్నారు. అవసరమైతే కళ్లద్దాలు ఇప్పించి ఉచితంగా ఆపరేషన్లకు ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, ఎంపీడీవో యర్రయ్య, సర్పంచ్ దొడ్డి మానస నర్సింహరావు, ఉపసర్పంచ్ రమేష్ ప్రసాద్, ఎఎన్ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన రేషన్ డీలర్లు

**నడిగూడెం, మే 1 ప్రభాతవార్త**



రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నార్కెట్‌పల్లిలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రేషన్ డీలర్ల బహిరంగ సభకు మండలం నుండి సోమవారం రేషన్ డీలర్లు తరలివెళ్లారు. ఈ సందర్భ ంగా మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు వరికెల రమేష్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. కమీషన్లు పెంచాలని, నెలవారీగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లక్ష్మీనర్సయ్య, లాల్‌బాబా, నారాయణ, కుమారి, మాధవి, నాగమణి, రత్నకుమారి, కోటయ్య, కిరణ్, వాసు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## భరోసా సభ పోస్టర్లు విడుదల

**నడిగూడెం, మే 1 ప్రభాతవార్త**



ఈ నెల 7న హైద్రాబాద్‌లో జరిగే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ బిఎస్పీ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానికంగా భరోసా సభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సభకు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నందున బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నేలమర్రి శ్యామ్, మంజుల, శ్రావణ్, సురేష్, గోపాలకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారీ వర్గంపై పోరుకు సిద్ధం కావాలి

కోదాడ టౌన్, మే 1 ప్రభాతవార్త

పెట్టుబడిదారీ వర్గంపై కార్మికులు పోరుకు సిద్ధం కావాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు అన్నారు. సోమవారం ఎఐటియుసి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకలను ఘనంగా నిర్వ హించారు. వాడవాడలా ఎఐటియుసి జెండాలను ఆవిష్కరించి ప్రభుత్వ హాస్పిటల్ నుండి కార్మికులు ర్యాలీగా బయలుదేరి మెయిన్‌రోడ్డు ద్వారా రంగా చౌరస్తా నుండి తిరిగి బాలుర ఉన్నత పాఠశాల వరకు కార్మికులు కదం తొక్కారు. మహిళా కార్యకర్తలు డప్పు వాయిద్యాలు, కోలాటాలతో కోదాడ పట్టణం ఎరుపుమయంగా మారింది. అనంతరం మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎఐటియుసి రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అర్హత లేని, పోరాటాలు లేని పాలక, ప్రతిపక్ష పార్టీలు మేడే పేరుతో ఓట్లు దండుకోవడం కోసం వస్తు న్నాయని, కార్మిక లోకం జాగ్రత్తగా ఉండా లన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు అధికారం రాగానే కార్మికుల మెడపై కత్తి వేలాడదీస్తారని టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అన్నీ కార్మిక వ్యతిరేక పార్టీ లేనని వారికి బుద్ధి చెప్పి కార్మికులు ఐక్యంగా ఉండాలన్నారు. దేశంలో మరో స్వతంత్ర పోరాటానికి కార్మికులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, బత్తిని హనుమంతరావు, బద్దం కృష్ణారెడ్డి, షేక్ లతీఫ్, పోతురాజు సత్యనారాయణ, జివి రాజు, రేపూరి వెంకటాచారి, శ్రీనివాస్, నాగార్జున, ఎస్‌కె జానీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై కూర్చుని నిరసన

అనంతగిరి, మే 1 ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ సోమవారం మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రొబేషన్ పీరియడ్ పూర్తి అయిందని, వెంటనే జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్‌ను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అక్షయ్‌తేజ, అజ్మత్‌అలీ, స్వాతిశ్రీ, వెంకటేష్, త్రివేణి, రజిత, సునీత, శ్రీనివాస్, గోపి, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు సముచిత స్థానం

కోదాడ రూరల్, మే 1 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎంపిపి చింతా కవితరెడ్డి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం కష్టపడుతూ తమ నిరంతర శ్రమ ద్వారా సమస్త మానవాళికి సంతోషకరమైన జీవితాన్ని అందిస్తున్న కార్మిక, కర్షక లోకానికి ఎప్పుడూ కృతజ్ఞులమన్నారు. కార్మికుల శ్రమ లేకుండా జీవితం ఆగమ్యగోచరంగా ఉంటుందని, వారి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం లభించాలని, వారికి సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. కార్మిక లోకాన్ని ఏకం చేసి కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి సాధించిన కార్మికుల ఐక్యత ఆదర్శణీయమన్నారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో సీఎం కెసిఆర్ కార్మిక, కర్షకుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, షేక్ రఫీ, పొయిలపంగు భిక్షం, శ్యామ్, సత్యనారాయణ, మనోహర్, మతీన్, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

కోదాడ రూరల్, మే 1 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాంబాబు, రాధాకృష్ణలు పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిధిలోని నల్లబండగూడెం పోరస్ లేబోరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు సిఐటియు జెండాను వారు ఎగురవేశారు. అనంతరం రామాపురం క్రాస్‌రోడ్డు నుండి నల్లబండగూడెం, చిమిర్యాల క్రాస్‌రోడ్డు వరకు కార్మికులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పనివిధానాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ 12 గంటల పని విధానం తీసుకురావడానికి ప్రయత్నిస్తుందన్నారు. 8 గంటల పనివిధానం కోసం కార్మికులు మరోసారి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కోల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కాలసాని సురేష్, కోశాధికారి మైలారిశెట్టి కోటేశ్వరరావు, కార్మికులు నాగభూషణం, ఎం. రాజా, బి. రామారావు, హేమసుందర్ కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికులకు దుస్తుల పంపిణీ

నడిగూడెం, మే 1 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులకు మేడే సందర్భంగా సోమవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం సీనియర్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. కార్మికులంతా ప్రభుత్వ గుర్తింపు కార్డులను పొందాలన్నారు. కార్మికుల ఐక్యతతో ఉండి సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా, మహేష్, ఇర్షాద్, ఇలియాజ్, లక్ష్మయ్య, రాము, గురవయ్య, యల్లయ్య, దుర్గారావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న మోదీ ప్రభుత్వం

కోదాడ టౌన్, మే 1 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎన్‌టియుసి ప్రాంతీయ అధ్యక్షులు, డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలను తీసుకువస్తే నేడు నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ కార్మికులు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను ఖండించాలన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, చింతలపాటి శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, కందుల కోటేశ్వరరావు, బషీర్, గంధం యాదగిరి, పాలూరి సత్యనారాయణ, స్టాలిన్, రజనీకాంత్, మాతంగి బసవయ్య, భీమిశెట్టి వెంకన్న, బాగ్దాద్, బాజాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ సేవలు అభినందనీయం

కోదాడ రూరల్, మే 1 ప్రభాతవార్త



వాసవి యూత్ క్లబ్ వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొనే కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లతో పాటు మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజ శ్రేయస్సుకై యూత్ క్లబ్‌లు చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. కాగా కార్యక్రమానికి సహకరించిన దాతలు బెలిదె శరభయ్య, సువర్ణలక్ష్మిల జ్ఞాపకార్థం వారి కుమారుడు బెలిదె అశోక్‌కుమార్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా ఆపదలో ఉన్న వారికి సహాయం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు బెలిదె భరత్‌కుమార్, కార్యదర్శి ఉప్పల నవీన్, యాదా కిరణ్, జగిని ప్రసాద్, రాయపూడి వెంకటనారాయణ, అఖిల్ సాయి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ కలయిక

కోదాడ రూరల్, మే 1 ప్రభాతవార్త




మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత ఆత్మీయంగా తమ్మరలోని రాధాకృష్ణ తోటలో కలుసుకుని వారి స్కూల్ నాటి మధురానుభూతులు గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించుకుని సన్మానించడంతో పాటు వారి మధ్య లేని విద్యార్థులను, గురువులను గుర్తు చేసుకుని ఘనంగా నివాళులర్పించారు. అందరూ కలిసి ఆనందంగా విందు ఆరగించి ఆటపాటలతో రోజంతా గడిపి వారు చేస్తున్న ఉద్యోగాలను బట్టి ఒకరికొకరు సహాయంగా ఉందామని చర్చించుకుని ఫ్రెండ్స్ అందరినీ ఒక చోట కలుసుకునేలా చేసిన వారి విద్యార్థులను సన్మానించుకోవడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తోటి విద్యార్థులను ఆదుకోవడం కోసం స్కూల్‌కు సహాయం చేద్దామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నారాయణ, సైదులు, నాగమణి, రామకృష్ణ, జీవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

మునగాల, మే 1 ప్రభాతవార్త

రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని రేషన్ డీలర్ల సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షుడు కనుమర్లపూడి శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం సోమవారం మండల కేంద్రంలో నార్కెట్‌పల్లిలో జరగనున్న బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 17200 మంది డీలర్లు ఉన్నారని, చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గౌరవ వేతనంతో పాటు ఉద్యోగ భద్రత, కమీషన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి ఇన్స్యూరెన్స్ తదితర, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు అశోక్‌కుమార్, సాగర్ల శివరాం, పూర్ణచందర్‌రావు, నాగేశ్వరరావు, రమేష్, అంతయ్య, కృష్ణ, సైదులు, రామేశ్వరి, పద్మావతి, నాగమణి, శ్రీవిద్య, విజయ తదితరులు పాల్గొన్నారు.



## అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం

**నాగారం 01 ప్రభాతవార్త**

అంధత్వ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం



ప్రారంభించిందని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కంటి వెలుగును సద్వినియోగం చేసుకొని ప్రజలు కండ్లను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, ఎంపిటిసి పరుశరాములు, సర్పంచ్ బోయిన శోభ లింగమల్లు, డాక్టర్ హర్షవర్ధన్, ఆప్తమాలజిస్ట్ ఉమా, హెల్త్ సూపర్‌వైజర్ వినోద, ఏఎన్ఎం ఎల్లమ్మ, నాగయ్య, శంకర్, ఆశాలు, అంగనివాడీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**అర్వపల్లి 01 ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మేడే ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, సిఐటియు, భవన కార్మిక సంఘాల, ఎలక్ట్రిషన్ యూనియన్, ఆయా సంఘాల అధ్యక్షులు జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరిరావు, శ్రీలక్ష్మినరసింహ్మ స్వామి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ ఆధ్వర్యంలో భూమయ్య జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శివ వెంకన్న, వీరయ్య, సైదయ్య, వినయ్, విజయ్, యాదయ్య, భద్రయ్య, సైదులు, సుధాకర్, వెంకన్న, ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకులు రణధీర్,ఎల్లయ్య, లవకుమార్, సతీష్, అనిల్, శ్రీను, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో :**

జాజిరెడ్డిగూడెంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు నాయకులు పోలేబోయిన లింగయ్య, భవన కార్మిక సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు బింగి కృష్ణమూర్తి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన కార్మిక సంఘం నాయకులు గౌరవ అధ్యక్షుడు కూర జహంగీర్, నరేష్, చారి, శ్రీరాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడన మేడే ఉత్సవాలు

**నూతనకల్ 01 ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం సిపిఎం, సిపిఐ ఆదర్శ మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్‌లు ఆ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.



అన్ని గ్రామాలలో గ్రామశాఖ కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సంజీవరెడ్డి, శ్రీను, నగేష్, సైదులు, కృష్ణారెడ్డి, ఉప్పల్ రెడ్డి, శ్రీను, తిరుమలేష్, రమేష్, హరీష్, మహబూబా, సిపిఐ మండల నాయకులు వెంకట్‌రెడ్డి, ఈరన్న, లక్ష్మయ్య, రవి, రంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, భూపాల్‌రెడ్డి, అశోక్, ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి నాగయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాధవరెడ్డి జయంతి వేడుకలు

**చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 74వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో చెన్నగోని అంజయ్యగౌడ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బత్తులస్వామి, కె.లింగస్వామి, ఊదరి నర్సింహ, ఢిల్లీ మాధవరెడ్డి తదితరులున్నారు. అనంతరం మేడేను పురస్కరించుకుని బిఆర్ఎస్ కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించి కార్మి కులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా టిడిపి మండల అధ్యక్షులు ఎండి.



హసన్బాయి ఆధ్వర్యంలో మాధవరెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మంత్రిగా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి చేసిన సేవలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బడుగు శ్రీరాములు, గంగాధర్, నల్ల పర్వతాలు, బొంగు బాదుషా, కాటెపల్లి శేఖర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి దేప శ్యామ్‌సుందర్, తడక కోటేశ్వర్, భిక్షపతి, సోమేష్ తదితరులున్నారు. అదే విధంగా దండు మల్కాపురంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి దేప శ్యామ్‌సుందర్ తదితరులున్నారు. అదే విధంగా టిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాధవరెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, ముప్పిడి శ్రీనివాస్, చిన్నం బాలరాజు, కృష్ణ, శ్రీధర్‌రెడ్డి, బోయ సంజీవ, రమేష్, గణేష్, ప్రకాష్‌రెడ్డి, సాయికిరణ్, పాండు, నరేష్, మధు, శివ తదితరులున్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



**చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త**

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అరుణ పతాకాన్ని ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మేడే వేడుకలను నిర్వహించారు. ఎండి.పాషా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కల్లూరి మల్లేశం, ప్రజా సంఘాల నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, బండారు నర్సింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ అరుణ్‌కుమార్, చీరిక సంజీవరెడ్డి, గోశిక కరుణాకర్, బత్తుల దాసు, తడక మోహన్, చెన్నబోయిన వెంకటేశం, దేవయ్య, శివ, రాములు, రవి, యాదయ్య, పాపయ్య, ఆకుల ధర్మయ్య, చీరిక అలివేలు తదిరతులున్నారు.



**ఏఐటియుసి ఆధ్వర్యంలో..**

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఏఐటియుసి, సివిల్ సప్లై హమాలీ యూనియన్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అరుణ పతాకాలను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, రహమాన్, రామలింగం, రాములు, యాదయ్య, సాయిలు, అయిలయ్య, హమాలీ యూనియన్ నాయ కులు పాపగల్ల శంకరయ్య, పిల్లి శంకరయ్య, భిక్షపతి, కొక్కు సైదులు, కె. వెంకటయ్య, సంజీవ, యాదయ్య, ఈశ్వర్, అబ్బాస్, శంకరయ్య, లింగస్వామి, శ్రీకాంత్, నరేష్ స్వామి, బాబు, ధనమ్మ తదితరులున్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**బీబీనగర్, మే 1 ప్రభాతవార్త**



మేడే సందర్భంగా బీబీనగర్ మండలంలో సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కొండమడుగు, జమీలాపేట, వెంకిర్యాల, రాయరావుపేట గ్రామాల్లోని పరిశ్రమల ముందు కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ కారిమకులు, కర్షకులు నిరంతరం కష్ట ఈవులు, శ్రమ జీవులు, ఉద్యోగ కార్మికులు శ్రీకాకుళం జిల్లాల్లో పోరాడి 12 గంటలు ఉన్న దాన్ని కార్మకులు పోరాడి సాధించుక్ను 8 గంటల పని దినాన్ని సాధించుకోవడం కారి ్మకుల పోరాట ఫలితమన్నారు. నాలుగు లేబర్ కోడ్ కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. ఇడ్లు లేని పేదలకు ఇండ్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాస్, ఎరుకల బిక్షపతి, శంకరయ్య, ఉమర్, వెంకటేశం, రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, సబ్బారెడ్డి, యాదమ్మ, కిరణ్, యాదగిరి, నగేష్, కృష్ణ, బాలయ్య, యాదగిరి, సంజీవ, జంగయ్య తదితరులున్నారు.

## దివీస్ ల్యాబోరేటరీస్‌కు మేడే పురస్కారం-2023 అందజేత

**చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలోని దివీస్ ల్యాబోరేటరీస్ పరిశ్రమకు ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ మేడే పురస్కారం-2023ను అవార్డును ప్రధానం చేసింది. దివీస్ యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను పరిగణలోకి తీసుకుని పరిశ్రమకు అవార్డును ప్రధానం చేయగా, కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా రవీంద్ర భారతిలో జరిగిన వేడుకల్లో పరిశ్రమ ఉపాధ్యక్షులు మధుబాబు, జిఎం సుబ్బారావులు అందుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**బీబీనగర్, మే 1 ప్రభాతవార్త**

బీబీనగర్ మండల పరిధిలోని బుట్టిగూడెంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1995-96 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత నాటి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆనందంగా జరుపుకున్నార. నాటి ఉపాధ్యాయులు పురుషోత్తం, గుర్రం వెంకటేశ్వర్లు, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, సత్తయ్య లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మద్దూరి జంగయ్య, బద్దం స్వామి, దుంప శ్రీధర్, కాసుల రామాంజనేయులు, కాసుల సురేష్, మండల రాములు, లక్ష్మణ్, అరుంధతి, సరస్వతి, పావమ్మ తదితరులున్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

**చిట్యాల, మే 1 ప్రభాతవార్త**

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల పట్టణంలో సీఐటియు, సీపీఎం, సిపిఐ, పిఆర్‌పిఎస్, బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం, సిఐటియు నాయకులు జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ





సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరికీ కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ ప్రపంచ, భారతదేశ సామాజిక నిర్మాణమంతా ప్రపంచ కార్మికుల కష్టంపై నిర్మితమైందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బిఆర్‌కెయు అధ్యక్షుడు పోలేపల్లి సత్యనారాయణ, సీపీఎం నాయకులు అవిశెట్టి శంకరయ్య, పామనగుళ్ల అచ్చాలు, జిట్ట సరోజ, సిపిఐ మండల కార్యదర్శి అక్బర్, పట్టణ కార్యదర్శి షరీఫ్, బిఆర్ఎస్ నాయకులు బెల్లి సత్తయ్య, ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కొసనం అశోక్, దుర్గం జలంధర్, ఉయ్యాల లింగస్వామి, రాపోలు రంగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాల భిక్షం, నాయకులు చింతకింది విజయ్, మంచాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మేడే వేడుకలు

**నడిగూడెం, మే 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు, ఎఐటియుసి, సిపిఎం, భవన నిర్మాణ కార్మికుల సంఘం, ఆటో వర్కర్స్, పెయింట్ వర్కర్స్, గ్రామీణ హమాలీ వర్కర్స్ యూనియన్‌ల ఆధ ్వర్యంలో వేడుకలు జరిగాయి. మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలంటూ కార్మిక చట్టాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. నడిగూడెంలో బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్మికుల స ంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పల్లపు శ్రీనివాస్, వీరసా ్వమి, మల్లిఖార్జున్,



చారి, ఇస్మాయిల్, కాసాని వెంకన్న, రమణారెడ్డి, మహేష్‌గౌడ్, దున్నా ప్రవీణ్, విజయరామారావు, నాగవరపు రాము, రవి, సిపిఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్, ఏనుగుల వీరాంజనేయులు, బెల్లంకొండ హనుమయ్య, తిరపయ్య, మల్లెల వెంకన్న, సయ్యద్ హుస్సేన్, మస్తాన్, కేసగాని భద్రయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గురవయ్య, ఉపేందర్, ఉప్పలయ్య, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**పెన్‌పహాడ్, మే 1, ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలను ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ హమాలీ సంఘం అద్యక్షు, కార్యదర్శులు ఒగ్గు వీరయ్య, ఒగ్గు వెంకన్న జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫ్లమయ్యేయని అన్నారు. పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు. 137 మేడే సందర్భంగా కార్మికులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది లింగయ్య, చనగాని మల్లయ్య, రణపంగి సురేందర్, మచ్చ శ్రీణు, ఒగ్గు వెంకన్న, జానీ, ఉపేందర్, వినోద్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకుని కార్యదర్శుల నిరసన

**పెన్‌పహాడ్, మే 1, ప్రభాతవార్త:**



జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెలో బాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం కళ్లకు గంతలు కట్టుకొని వినూన్నతాంగా నిరసన తెలిపారు. వారి సమ్మెకు సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ నాయకులు దనియాకుల శ్రీనివాస్ సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అద్యక్షులు దారవత్ రమేష్‌నాయక్, ఉపాధ్యక్షులు యగ్గడి దివ్యబారతి, ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, శివకుమార్, రాజేష్, చంద్రశేఖర్, రమేష్, సంజయ్, విజయ్, అఖిల్, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

**తుంగతుర్తి 01 ప్రభాతవార్త**



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఏఐటిసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్డుపై కార్మికులు పెద్ద ఎత్తున కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికాగో నగరంలో 1886 సంవత్సరంలో 18 గంటల పని దినాలకు వ్యతిరేకంగా పోరాడిన కార్మికుల ప్రాణ త్యాగమే నేటి 8 గంటల పని విధానం ఉందన్నారు. చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని జరిగిన పోరాట విజయ సూచిక మేడేను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ఏకైక పండుగని అన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే దానిలో కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ యూనియన్ సంఘం, రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ యూనియన్, ఆటో డ్రైవర్స్ యూనియన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, శ్యాంజుందర్, న్యాయవాది రాజారాం, రామస్వామి, సత్యం, సుదర్శన్, నగేష్, రమేష్, సిపిఎం పార్టీ నాయకులు విష్ణుమూర్తి, ఎల్లయ్య, హుస్సేన్, ఎల్లయ్య, వీరస్వామి, యాదయ్య, శంకర్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమ్మెకు ప్రజాప్రతినిధుల మద్దతు

**చిట్యాల, మే 1 ప్రభాతవార్త**

గత నాలుగేళ్లుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా విధులు నిర్వహించిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌గా పరిగణించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె సోమవారం నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శుల డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## శ్రీను మృతికి బిజెపి నాయకుల ఘన నివాళి

**చిట్యాల, మే 1 ప్రభాతవార్త**



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంకు చెందిన నూతి శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ శేపూరి రవీందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్‌లు సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ బూత్ అధ్యక్షులు ఆగు సైదులు, అమరోజు సందీప్, బట్టు నందు తదితరులు పాల్గొన్నారు.

## హాకీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సుంకరి

**చిట్యాల రూరల్,**



మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత హాకీ శిబిరాన్ని సోమవారం జడ్పీటీసపి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్ ప్రారంభించారు. ఈ ఉచిత హాకీ శిక్షణ శిబిరాన్ని ఈ నెల 31 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాలను విద్యార్థులు, క్రీడాకారులు వినియోగించుకోవాలన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, శిక్షణ కోచ్ గంగాపురం రాము, వ్యాయామ ఉపాధ్యాయులు కొండ పరమేష్, సాగర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు ఛలో నార్కట్‌పల్లి

**నాగారం 01 ప్రభాతవార్త**




నాగారం మండలంలోని రేషన్ డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని నాగారం మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు పాశం సరస్వతి మధుసుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ జాయింట్ యాక్షన్ కమిటీ జెఏసి పిలుపు మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలో జరుగు బహిరంగ సభకు సోమవారం నాగారం మండలం నుండి రేషన్ డీలర్లు బయల్దేరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సభకు తరలివెళ్లిన వారిలో మండల ఉపాధ్యక్షులు శైలజ వెంకరెడ్డి, మండల రేషన్ డీలర్లు లింగారెడ్డి, నరేష్, సూరయ్య, లింగయ్య, వినీత, పుష్పాంజలి, ఉప్పలయ్య, లక్ష్మి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే మండలం.. అభివృద్ధి శూన్యం

**-సమయానుకూలంగా అందుబాటులో ఉండని అధికారులు**

**- సిబ్బంది సరిపోను లేరని మండల ఉన్నతాధికారులు ప్రజలకు చెప్తుతున్న వైనం**

**- సిబ్బంది లేకపోవడంతో పనిభారం ఎక్కువ అవుతుందని పనులు తప్పిస్తున్న అధికారులు**

**- రైతులకు అందుబాటులో ఉండని ఇంఛార్జ్ వ్యవసాయాధికారి**



**చింతలపాలెం,మే 1 ప్రభాతవార్త**

చింతలపాలెం కేంద్రంగా మండలం ఏర్పడి ఆరున్నర ఏళ్ల గడుస్తున్నాయి. కానీ ఇప్పటికి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నది. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేవు. అద్దె భవనాలలో అరకొర సౌకర్యాల నడుమనే కొట్టు మిట్టాడుతున్నాయి. మండలాల పునర్వి భజనలో భాగంగా చింతలపాలెం కేంద్రంగా 16 గ్రామపంచాయితీలతో 2016 అక్టోబర్ 10న నూతన మండలాన్ని ప్రకటించారు. కొత్త మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను తాత్కాలికంగా అద్దె భవనాలలో ఏరా ్పటు చేశారు. విద ్య, వైద్యం మరికొన్ని శాఖల కార్యాలయాలను అసలే ఏర్పాటు చేయలేదు. కొత్త మండలం కోసం డిమాండ్ చేసిన ప్రజా ప్రతినిధులు, మండలం ఏర్పాటైన అనంతరం వసతుల కల్పనపై శ్రద్ధ చూపలేదు. దీంతో జిల్లా అధికారులు సైతం కార్యాలయాలకు శాశ్వత భవనాల ఏర్పాటుకు చొరవ చూపలేదు.

**అద్దె భవనాలే దిక్కు...**

నూతన మండలంగా ఏర్పడి ఆరున్నరేళ్ల అవుతున్నా ఇప్పటికీ పలు కార్యాలయాలు అద్దె



భవనాలలోనే కొనసాగుతున్నాయి. తహసిల్దార్, ఎంపిడివో, వ్యవసాయశాఖ కార్యాలయాలు అరకొర వసతుల నడుమ ఇరుకు భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కొత్తగూడెం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్నటువంటి పాత సర్వశిక్ష అభియాన్ భవనంలో పోలీస్‌స్టేషన్ కొనసాగుతుంది. సొంత భవనాలు లేకపోవడంతో సిబ్బందితోపాటు కార్యా లయాలకు పనుల నిమిత్తం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక కార్యాలయాలలో సౌకర్యాలు లేకపోవడంతో శిక్షణ తరగతులు ప్రజావాణి తదితర కార్యక్రమాలు తూతు మంత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణంకోసం మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉనా ్న అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంలో అలసత్వం ప్రదర్శి స్తునా ్నరు.

**అసలు వీటికింకా దిక్కే లేదు....**

నూతన మండలం ఏర్పాటు సమయంలో ప్రకటించిన ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖల కార్యా లయాలతో పాటు పలు సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. మెరుగైన వైద్యం కొరకు వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మార్కెట్ యార్డు, డంపింగ్ యార్డు, కస్తూర్బా గాంధీ విద్యాలయం, గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాల్సి ఉంది. నిత్యం రద్దీగా ఉండే మండలకేంద్రంలో ఒక్కచోట కూడా పబ్లిక్ టాయ్‌లెట్లు లేవు. మండలంలో పెద్దసంఖ్యలో పరిశ్రమలు ఉన్నా స్థానికంగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రమాదాలు జరిగిన సమయంలో పక్క మండలాల నుండి ఫైరింజన్ వచ్చేసరికి పరిస్థితి చేయి దాటే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు చొరవచూపి మండల కేంద్రంలో సౌకరా ్యల కల్పనకు కృషి చేయాలని ప్రజలు అభిప్రాయపడుతునా ్నరు.

# గౌరవ వేతనం ఇవ్వాలి



**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**

**డీలర్ల సమస్యలను పరిష్కరించాలి**

**- జాక్**

రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న 17200 మంది రేషన్ డీలర్లు చాలీ చాలని కమిషన్లతో పని చేస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, రేషన్ డీలర్లకు కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర జాక్ అధ్యక్షుడు నాయకోటి రాజు డిమాండ్ చేశారు.సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్ల గౌరవవేతనం సాధన సభలో జాక్ నాయకులతో కలిసి మాట్లాడారు. చాలీచాలని కమిషన్లతో కుటుంబాలను ఈడ్చుకువస్తున్న డీలర్లకు గౌరవ వేతనం తప్పక ఇవ్వాలని, లేని పక్షంలో పోషణ భారం భరించలేక తప్పనిసరి పరిస్థితిలో జూన్ 5న రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నామని ఆయన అన్నారు.గత తొమ్మిది సంవత్సరాలుగా డీలర్ల న్యాయపరమైన సమస్యల పరిష్కారాని కి ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఎటువంటి ఫలితం లేకపోవడంతో సమ్మెబాట పడుతున్నామని ఆయన అన్నారు. గౌరవ వేతనం, వెంటనే కమిషన్ రిలీజ్ చేయడం,సరైన తూకంతో బియ్యం పంపడం , గ్రూపు ఇన్సరెన్సు వంటి తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నేరవేర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో గౌరవ వేతనం సాధన జాక్ వైస్ చైర్మన్ బత్తుల రమేష్ బాబు, కన్వీనర్ దొమ్మటి రవీందర్, గడ్డం మల్లికార్జున్, ఉమ్మడి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు , నాయకులు ఏసుగు మల్లారెడ్డి, యలగల రాజయ్య, చక్రహరి నాగరాజు, కందుల శంకర్, కోటగిరి సూర్యనారాయణ, వెంకటేష్, తీగల అశోక్, గొల్ల పూడి శ్రీనివాస్, పులి చింతల సత్తిరెడ్డి, పగిళ్ళ వెంకటేశ్వర్లు, గొర్ల శంకర్ నాయక్, కనుమల్లపూడి శ్రీనివాస్, సింగిరెడ్డి రజిత, శ్రీనివాస్ రెడ్డి, సాగర్ల శిరావు,పాండయ్య సురిగి వెంకటేష్, నార్కట్‌పల్లి అధ్యక్ష ఉపాధ్యక్షులు ఉపేందర్, భిక్షం గౌడ్ , ఉమ్మడి జిల్లాల రేషన్ డీలర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికీ అన్యాయం జరగదు - ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఎవరికీ అన్యాయం జరగదని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రేషన్ డీలర్ల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని ఆయన హామీ ఇచ్చారు.తమ డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానిని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు రేషన్ డలర్ల సంఘం నాయకులు ఘనంగా సన్మానించి కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జాక్ అధ్యక్షులు నాయకోటి రాజు, బత్తుల రమేష్ బాబు, మండల అధ్యక్షుడు ఉపేందర్, ఉపాధ్యక్షుడు భిక్షం,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.




# ఘనంగా మేడే ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణంలో సిపిఎం సిఐటియుల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మరియు నాయకులు పాల్గొని జెండా ఆవిష్కరించి కార్మికుల హక్కుల చట్టాల పరిరక్షణకు ప్రభుత్వాలు ముందుకు రావాలని, వారి శ్రమను దోపిడి చేయకుండా చేడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి భారీ ర్యాలిని నిర్వహించి కార్మికులకు సంబంధించిన నినాదాలను చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయ్యన్న, మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్, ఎస్.కె.నన్నే సాహబ్, దండు రవి, మంద గోపాల్, అశోక్, బొల్లెద్దు సైదులు,వెంకన్న, మర్రి యాదగిరి,సామ సుఖేందర్ రెడ్డి, మంద ఎల్లయ్య , చెరుకు శ్రీకాంత్, భీంపాక అంజయ్య దేశగాని కృష్ణ, నరసింహ, మురళి,వివిధ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవ వేడుకలు

**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి ఆర్కొక విభాగం అధ్యక్షులు పంజాల రామలింగం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవి ష్కరణ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి పాల్గొని కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఎడ్ సెట్ దరఖాస్తు గడువు పెంపు

**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**

ఎడ్‌సెట్ 2023 దరఖాస్తు గడువును ఈ నెల 6 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా చేసుకోడానికి పెంచినట్లు ఎడ్‌సెట్ 2023 చైర్మన్ ఆచార్య చొల్లేటి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 6వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**



తెలంగాణ గ్రామ పంచాయితీ కారోబార్‌ల సంఘం నార్కట్‌పల్లి మడంల నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా వరై నర్సింహ్మా, ఉపాధ్యక్షురాలిగా సామ సునిత, కార్యదర్శిగా పోలె శేఖర్, స.కార్యదర్శిగా ఏనోతుల శివ శంకర్, కోశాధికారిగా సతీష్‌లతో కూడిన కార్యవర్గాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ సమక్ష ంలో ఎన్నుకున్నారు.

# ధాన్యం వెంటనే అన్‌లోడ్ చేయాలి

**నార్కట్‌పల్లి, మే 1 ప్రభాతవార్త**



ఐకెపి సెంటర్ల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లు అన్‌లోడ్ చేసుకోవాలని మండల తహశిల్దార్ సైదులు రైస్ మిల్లర్లకు సూచించారు.సోమవారం మండలంలోని జువ్విగూడెం గ్రామంలో గల శివ సాయి వినాయక రైస్ మిల్లు, అక్కెనపల్లిలో గల చెన్నకేశవ రైస్ మిల్లులను ఆయన సందర్శించి ధాన్యం వెంటనే అన్‌లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వెంటాడుతున్న అకాల వర్షాలు

## అందుబాటులో లేని టార్పాలిన్ కవర్లు

## కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం రాశులు

## జిల్లాలో దంచి కొడుతున్న వర్షాలు

*శాలిగౌరారం 01 (ప్రభాతవార్త)*

ఈసారి నైరుతి రుతుపవనాలు ముందే వస్తుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. అకాల వర్షాలు వెంటాడుతుండడంతో ధాన్యాన్ని సంరక్షించుకునేందుకు సరిపడా టార్పాలిన్ కవర్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు, ఏటు వైపు నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తుందో తెలియని



పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులతో రైతులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వర్షం వస్తే పంటను కాపాడుకునేందుకు టార్పాలిన్ కవర్లు తగినన్ని అందజేయడంలో జిల్లాలోని మార్కెటింగ్, పౌర సరఫరా, వ్యవసాయ శాఖల అధికారులు విఫలమయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులలో చేసేది ఏమి లేక రైతులే తమ సొంత ఖర్చుతో కవర్లను,ప్లెక్సీలు తెచ్చుకొని ధాన్యం రాశులపై కప్పుతున్నారు. నేలపై నుంచి వర్షపు ధారలతో ధాన్యంతో కొట్టుకపోతుంది. ఈ పరిస్థితుల్లో చిన్నపాటి వర్షం వచ్చిన ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికి ధాన్యం తడుస్తుందని వాపోతున్నారు. వడ్లు తడిస్తే తరుగు ఎక్కువగా తీస్తారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చాక కనీసం పది రోజుల పాటు తూకం కోసం వేచి చూడాల్సి వస్తుందని తూకమయ్యాక లోడింగ్‌కు మరో మూడు రోజులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు



పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాలిగౌరారం మండలంలో గత మూడు రోజులుగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురుస్తుంది. దీంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం మండలంలో 12 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. వీటిలో ఐకెపి ఆధ్వర్యంలో 6, పిఎసిఎస్ ఆధ్వర్యంలో 4, ఎస్‌డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 2 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. ఐకెపి ఆధ్వర్యంలోని గురజాల, బైరవుని తండా, మనిమద్దె, చిత్తలూరు, రామంజాపురం, రామగిరి కేంద్రాలలో 7500 బస్తాలు, పిఎసిఎస్ ఆధ్వర్యంలోని శాలిగౌరారం, తిరుమల రాయినిగూడెం, అడ్లూరు, మాదారం కలాన్ కేంద్రాలలో 9200 బస్తాలు, ఎస్‌డిఎంఎస్ ఆధ్వర్యంలోని ఎన్జీ కొత్తపల్లి, తుడిమిడి కేంద్రాలలో 1200 బస్తాలు కొనుగోలు జరిగి ఎగుమతులు కాకపోవడంతో తడిసి ముద్దయ్యాయి. ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*తిరుమలగిరి 01 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండలంలోని కన్నారెడ్డి కుంట తండాలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ భానోత్ శ్రీను, ఎంపిటిసి జమ్మిలాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమం మారుమూల గిరిజన ప్రాంతాల్లో నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంధత్వ నివారణ చర్యలో భాగంగా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు పైబడిన వారికి ఉచితంగా మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ సమతరాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, సరిత, ర్యూస్సీ, ఎల్లేష్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపు మంజూరుకు కృషిచేసిన ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు

*తుర్కపల్లి, (ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో రేషన్‌షాపు లేక గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో ఆమె వెంటనే సానుకూలంగా స్పందించి రేషన్ షాపు మంజూరుకు కృషి చేసినందుకు ఆమెకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశానుసారం గ్రామస్తులు భువనగిరి డీఎస్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చాడ కరుణాకర్‌రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి పసుపు నర్సింహులు, మండల నాయకులు పసుపుల కనకరాజు, అక్కినేని నారాయణరెడ్డి, నీల దుర్గేష్, నీల ఆలయ, పసుపుల కనకయ్య, అక్కినేని పల్లి కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*తుర్కపల్లి, (ప్రభాతవార్త :*

ఈ నెల 6వ తేదీన తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో శ్రీసాయి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల గిరిజన నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... ఈ నెల 6వ తేదీన మండలానికి గిరిజన కార్పొరేషన్ నిధులు సుమారు మూడు కోట్ల వ్యయంతో 11 రోడ్డులకు శంకుస్థాపన చేయనున్నట్లు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సత్యవతిరాథోడ్ హాజరవుతున్నారని తెలిపారు. ఆమెకు గిరిజన నాయకులు ఘనస్వాగతం పలకాలని సూచించారు. ఇట్టి ఆత్మీయ సమ్మేళనానికి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిన్నపురెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జడ్పీవైస్ చైర్మన్ ధనవాత్ బిక్కునాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మిరిశెట్టి నర్సింహులు, తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజపేట మండలాలకు చెందిన గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికులను సన్మానించిన ఏకే పౌండేషన్ చైర్మన్

*హాలియా, (ప్రభాతవార్త, మే 1:*



కార్మిక దినోత్సవం సందర్భంగా హాలియా మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులను ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రతి కార్మికుని సేవలను కొనియాడుతూ వారిని శాలువాలతో సన్మానించి అభినందించి వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పారిశుధయ కార్మికులు తుటిపల్లి వెంకటయ్య, అన్నెపాక శ్రీను, జానీ, దాసు, అంజయ్య, మొగులయ్య, లింగయ్య, కాశయ్య, నాగయ్య, శంకర్, అశోక్, సాంబయ్య, ముత్తమ్మ, వెంకటయన, యాదమ్మ, సైదమ్మ, పార్వమ్మ, ముతాయలమ్మ, కాసమ్మ రజిత, లక్ష్మమ్మ, నర్సమ్మ, కావ్య, అంజనేయులు, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం

*హాలియా, (ప్రభాతవార్త, మే 1:*

పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల చట్టాలను నేడు మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హాలియాలో సీఐటీయు అధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియా పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్నదని రైతులకు ఎంఎస్పీ మద్దతు ధర ప్రకటించకుండా రైతు




వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. దీనికి నిరసనగా రాజకీయాలకతీతంగా కార్మిక కర్షక ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ట్రేడ్ యూనియన్ అధ్వర్యంలో రైస్ మిల్ బజార్, హమాలీ, రిక్షా, భవన నిర్మాణ కార్మికులు, మార్కెట్ కమిటీ హమాలీ వివిధ కార్మికులు అడ్డాల వద్ద మేడే కార్యక్రమాన్ని జరుపుకొని జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, పొదిల వెంకన్న, కారంపూడి ధనమ్మ, ఏసోబు, అన్నెపాక శ్రీను, జాను, పరుశురాం, ఖలీల్, యాదయ్య, పేరూరు శ్రీను, గణపతి, జానీమియా, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ కార్యదర్శుల సమ్మెకు మద్దతుః జపీఎస్, వోపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని చేస్తున్న శాంతియుత నిరవధిక సమ్మె 4వ రోజు కార్యక్రమానికి సీపీఎం, సీఐటీయు నాయకులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, అవుతా సర్దయ్య, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, అనుముల మండల వైస్ ఎంపీపీ మాలే అరుణ, కొత్తపల్లి సర్పంచ్ బూడిద స్వాతి, ఎంఆర్‌పీఎస్ నాయకులు బూడిద విజయ్‌లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పి.వెంకన్న, రియాజ్, లక్ష్మీనారాయణ, గోవర్ధన్, గిరి, రాము, జాన్, శ్రీనివాస్, మధు, సంతోష్, సుహాసిని, సునిత, మల్లీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక, కర్షకుల మేడే పండుగ



భవన నిర్మాణ సంఘం నాయకులు మల్లేష్, కొండయ్య, గ్రామపంచాయతీ కార్మికులు మల్లెంల మల్లయ్య, సజ్జు, చంద్రయ్య, రాములమ్మ, సంఘ అనుబంధ సభ్యురాలు బువ్వమ్మ, సునీత, సంతోష్, దడిదే బాలు, బాలెంల రామకృష్ణ, బాలెంల మల్లేష్, జనార్ధన్, మేస్త్రీ మల్లయ్య, పనికిర సూర్యకుమార్, గూడెపు ఎల్లయ్య, బాలెంల పరుశురాములు, రామస్వామి, బోడ పాండు, తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**

మేడే సందర్భంగా అడ్డగూడూరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో సీపీఐ,సీపీయం, ప్రజాసంఘాలు, భవన నిర్మాణ సంఘం, గ్రామపంచాయతీ కార్మికుల, ఇతర కార్మిక అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో మేడే ఎర్రజెండా ఎగురవేయడం జరిగింది. అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దేవగిరి ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాపి మేస్త్రీ యూనియన్ అధ్యక్షుడు గజ్జెల్లి రవి, పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు బాలెంల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ మాట్లాడుతూ .. అమెరికాలో చికాగో నగరంలో పనిగంటల తగ్గింపు కోసం పోరాటాలు చేసి అసువులు బాసిన కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రజెండా అని అన్నారు. నాటి అమరవీరుల త్యాగం స్మారకార్థం, ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న దినోత్సవం మేడే అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని మేడే స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కమిటీ సభ్యులు భూపతి నర్సయ్య, చిత్తలూరి మల్లయ్య, శీలం శ్రీనివాస్, చిత్తలూరి స్వామి,

# శ్రమజీవుల కష్టానికి గుర్తింపు మేడే

## -భువనగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుర్గాయి హరిప్రసాద్, మండల ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు బొల్లపల్లి అశోక్, మున్సిపల్ కార్మికులు గాయపాక రమేష్, కలకొండ స్వామి, గంగారం నర్సింహారావు, ఈశ్వర్, కూరెళ్ళయాదగిరి, బర్రె శ్రీధర్, నరేందర్‌కుమార్, సాయిరాజు, మహేష్, లక్ష్మయ్య, ఎల్లమ్మ, జంగయ్య, నరేష్‌కుమార్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి, ప్రభాతవార్త :**

భువనగిరి పట్టణంలో మేడే సందర్భంగా సమ్మద్ చౌరస్తా ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద భువనగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మున్సిపల్ కార్మికులు ఐక్యమత్యంతో పనిచేసుకుంటూ హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల నిరంతరం ఎండగడుతూ కార్మికులంతా సంఘటితంగా పోరాటం చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్మికులకు పర్మెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా శ్రమ తగిన ఫలితాన్ని ఇవ్వకుండా ప్రభుత్వ ఉద్యోగులకు సైతం సరైన సమయంలో జీతాలు, రావాల్సిన రాయితీలు ఇవ్వకుండా కేసీఆర్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. కార్మికులందరూ అసంఘటితమై రాజ్యాంగ పరిపాలన సాగించే కార్మికుల యొక్క శ్రేయస్సు కోరుకునే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్, జిల్లా కాంగ్రెస్

# జేపీఎస్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**గుండాల, ప్రభాతవార్త :**



ప్రొవిషన్ పిరియడ్ కాలపరిమితిని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూసుమని హరిశ్చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని సీపీఐ మండల కమిటీ పక్షాన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దినం విధులు నిర్వహిస్తే పూటగడవని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిత్యం ఎన్నో ఒతిళ్ళ నడుమ విధులు నిర్వహిస్తున్నప్పటికి, వారికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోతే సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళణ కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, నాయకులు సీమోను, శ్రీనివాస్, ఉప్పుల కొమురయ్య, కొర్న యోసేపు, సూరిగెల భిక్షం తదితరులు పాల్గన్నారు.

# కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**



మండలంలోని గట్టుసింగారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి ఒక్కరికి కంటి చూపు మెరుగుగా ఉండి చీకటి నుండి వెలుగు వైపు నడవాలని ఆకాంక్షతో కంటి వెలుగు పథకంతో ప్రజల్లో ఆనందాన్ని చూడాలని ముఖ్యమంత్రి కేసిఆర్ మంచి ఆలోచన చేసి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్ది సత్తయ్య, ఉపసర్పంచ్ ఏనుగుతల ఎల్లయ్య, నాగరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, బాలెంల మధు, అరవింద్, మండల వైద్యాధికారి జీ.ప్రవీన్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని కోక్యనాయక్ తండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ గ్రామానికి మంచినీటి కొరత ఉందని నా నిధుల నుండి ప్రజలకు ఉచితంగా నీరు అందించాలని మంచినీటిఒ ప్లాంట్‌ను నిర్మించడం జరిగిందని ప్రజలు ఈ ప్లాంట్‌ను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి స్నేహలత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో రైతు రాసి ప్రోడ్యూసర్ కంపెని లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించయుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం శుభ్రం చేసి కేంద్రాల వద్దకు తేస్తే ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2060, బి గ్రేడ్ రూ.2040 పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెని సిఎండి నెమురుగొమ్ముల మహేధశ్వర్‌రావు, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి స్నేహలత, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీలత, ప్రీయలత, కంపెని డైరెక్టర్లు కృష్నరావు, శ్రీనివాష్, సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపిన పంచాయతీ కార్యదర్శులు



**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శులు నాలుగవ రోజు సమ్మె భాగంగా కండ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జేపీఎస్, ఓపీఎస్‌ల రేగ్యులరేషన్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దార మహేందర్, శ్రీనివాస్, మధు, సాయికుమార్, అల్తాఫ్, సందీప్‌రెడ్డి, సోమేష్‌నాయక్, వెంకటేష్, నాగరాజు, అరుణ్‌కుమార్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట పట్టణంలో, మండలంలోని సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. మేడే సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 1886 మే 1 అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు 18 గంటల పని విధానమును వ్యతిరేకంగా 8 గంటల పని విధానం పద్ధతిని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ చికాగో నగరంలో ప్రదర్శన జరిపారని, ఆనాటి క్రూర నిరంకుశ ప్రభుత్వం ప్రదర్శనపై తుపాకీ కాల్పులు జరుపగా అనేక మంది కార్మికులు అమరులయ్యారని, నాటి నుండి నేటి వరకు వారి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యతతో పోరాటాలు చేస్తూ ఎన్నో హక్కులు సాధించుకున్నారని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ సరళీకరణ విధానాలతో పెట్టుబడిదారి దోపిడీ వర్గాలకు అనుకూలంగా పని చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య విధంగా జరుగుతున్న పోరాటాలను కార్మికుల సమ్మెలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారితో దోపిడీ వర్గాలను బలపరుస్తూ అణచివేసే విధంగా పూనుకున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ప్రజాశ్రేయస్సు కోసం కాకుండా అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం కాకుండా ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తాము సాధించుకున్న హక్కుల సాధనమైన ఐక్యమత్యంగా కలిసి పోరాటం చేయాలన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో గ్రామాలలో పార్టీ జెండాలను ఎగురవేయడం జరిగింది. మేడే సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ, టాంగా, ఆటో, చిన్న వ్యాపారులు, మున్సిపల్,



మోటార్ వెహికల్, భవన నిర్మాణ కార్మికుల సంఘాలు, ఏఐటీయూసీ జెండాలను ఎగురవేసి ఘనంగా మేడే వేడుకలను నిర్వహింఆరు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సీపీఐ మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీనియర్ నాయకులు బబ్బురి నాగయ్య, మున్సిపల్ కో.ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు రాయగిరి బాలకిషన్, గోపగాని రాజు, మాటూరు మల్లయ్య, పేరబోయిన బంగారి, మునుకుండ్ల నర్సమ్మ, అరే పుష్ప, ముక్కెర్ల పెంటయ్య, ముదురు భాగ్య, గుండు వెంకటేష్, దండబోయిన వీరస్వామి, ఏఐటీయూసీ నాయకులు మురారి శంకర్, గుండు అంజయ్య, పేరబోయిన స్వామి, తోట రాములు, వల్లా ఇల్లయ్య, తుమ్మల ఇస్తారి, పాకలపాటి రాజు, కంబాల వెంకటేష్, సత్తిబాబు, సాయినాథ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో వైభవంగా శతకోటి అరేరామనామ జపయజ్ఞం

**తుర్కపల్లి, ప్రభాతవార్త ::**



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీపాండురంగా ఆశ్రమం నిర్వహకులు అప్పల రసరాజు శర్మ ఆధ్వర్యంలో శతకోటి హరేరామ నామ జప యజ్ఞాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం ఏకాదశి అఖండన్నామ సంకీర్తనల్లో భాగంగా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శతకోటి హరే రామ నామ జప యజ్ఞాన్ని గ్రామస్తులు సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాండురంగ ఆశ్రమం నిర్వహకులు అప్పల రసరాజు శర్మ, హైమావతి గోధుమ కుంట పోచయ్య, తొలి చుక్క కుమారస్వామి, సర్పంచ్ డొంకని మల్లేష్, సింగం వెంకటేషం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, జనార్ధన్, సత్తయ్య, గొర్ల రామచంద్రం, శ్రీనివాస్, గోధుమ కుంట మురళి, రాజు, గోధుమ కుంట వెంకటేష్, కొన్నే సురేందర్, గోధుమకుంట నరసింహులు, గోధుమకుంట గణేష్, గురునాథం, మద్దూరి మల్లేషం, గ్రామస్తులు, అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవ వేడుకలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ కార్మిక విభాగం (బీఆర్ఎస్‌కేవీ) ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ లేబర్ అడ్డాలో బీఆర్ఎస్‌కేవీ మున్సిపల్ అధ్యక్షుడు జంగా సతీష్ జెండా ఎగురవేశారు. పోతాయిగడ్డకు సెంట్రింగ్ యూనియన్, గడిబజార్‌లో అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కళ్యాణ్ చక్రవర్తి, కౌన్సిలర్‌లు పురుగుల వెంకన్న, కూరెళ్ళ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ జంగా శ్రీనివాస్, గ్రంధాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, కార్మిక విభాగం ఉపాధ్యక్షుడు కూరెళ్ళ నాగరాజు, ప్రధాన కార్యదర్శి చెడిపల్లి ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు సింగిలన విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య, రైస్ కో.ఆర్డినేటర్ దబ్బటి రమేష్, బీఆర్ఎస్ జిలాన లనాయకులు కూరెళ్ళ పరమేష్, గజ్జి మల్లేష్, దాసరి ప్రవీణ్, పురుగుల మల్లయ్య, బోడ బాబురావు, కూరెళ్ళ సైదులు, కొనతం సత్తయ్య, గడ్డం స్వామి, కూరెళ్ళ ఇంద్రశేఖర్, ప్రభు, జంగ వెంకటనర్సు, పురుగుల రమేష్, కన్నెబోయిన సతీష్, జంగ నర్సయ్య, నిమ్మల భూపతి, బట్టు శోభన్, పిట్టల సంపత్, జంగ పవన్, నిలిగొండ అశోక్, పంగ నరేష్, పంగ సురేష్, సారగండ్ల మత్స్యగిరి, పండయాకు, బందెల శ్రీను, మెంట నగేష్, బద్దుల చిట్టిబాబు, అచ్చయ్య, మెంట రాజు, కూరెళ్ళ నరేష్, శ్రీను, రవి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మనోహరంగా లక్షపుష్పార్చన

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి పుణ్యక్షేత్రంలో స్వామి వారికి సోమవారం ఏకాదశిని పురస్కరించుకుని అర్చకస్వాములు లక్షపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఈ సేవలో అనేక మంది భక్తులు పాల్గొని, తిలకించి పునీతలయ్యారు.



# మేడే స్ఫూర్తితగా కార్మికులు హక్కుల హక్కుల కోసం ఉద్యమించాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా తమ హక్కుల కోసం ఉద్యమించాలని పాలడుగు గ్రామ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. సోమవారం సీపీయం పార్టీ ఆధ్వర్యంలో పాలడుగు రాగిబావి గ్రామాలలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సమాన వేతనం ఇవ్వాలన్న న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని అన్నారు. కార్మికుల సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ, లేకుండా పోతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులలోకి, ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలుడుగు గ్రామసర్పంచ్ మర్రిపెళ్ళి యాదయ్య, సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, పానిగుల రమేష్, పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, రాగిబావి శాఖ కార్యదర్శి ఎ్నినం వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి చితకింది సోమరాజు, మెండు శేఖర్‌రెడ్డి, ఎన్న కలమ్మ, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, సైదులు, వెండి యాదగిరి, కోసన ఉప్పలయ్య, శ్యామల శ్రీరాములు, పానుగుల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**కనగల్, మే 1 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కనగల్‌లో సిపిఎం ఆధ వ్ర్యంలో సోమవారం మేడే వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు పద్మావతి పార్టీ సభ్యులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**గుండాల, ప్రభాతవార్త :**

మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో మేడే ఉత్సవాలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతర బోయిన సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బందల యాదగిరి, పరశురాములు, సోమయ్య, నత్తి కృష్ణ, బాలమల్లు, గడ్డం దుర్గయ్య, ఆటో యూనియన్ అద్యక్షుడు చెరుకు శ్రీను, నీరటి ఐలయ్య, నరేష్, హామాలీ సంఘం అధ్యక్షులు శాఖ పురం యాకన్న, సోమయ్య, బాలయ్య, మూర్తి, లింగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడే దినోత్సవాన్ని మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సీపీఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘంనగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనరసయ్య పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రపంచంలో ఎక్కడైనా కార్మికులు సంఘటితంగా ఉండి తమ హక్కుల కోసమై పోరాడాలని ఎర్రజెండా గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేయాలని వారు తెలిపారు. తరువాత సివిల్‌సప్లై యూనియన్ అధ్యక్షులు పురుగుల మారయ్య జెండా ఎగురవేశారు. చెరువు కట్ట దగ్గర ఉన్న జెండాను ఏబీసీ మండల అధ్యక్షులు జంగా నరసయ్య ఎగురవేశారు. అలాగే పాత బస్టాండ్‌లో ఉన్న జెండాను సీపీఐ పార్టీ మోత్కూరు మండల కార్యదర్శి అన్నపు వెంకట్ ఎగురవేశారు. కేఆర్ భవనం ముందను చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాసికంటి లక్ష్మీనరసయ్య జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బుష్‌పాక నరసింహ, గొలుసుల యాదగిరి, తాడూరు లక్ష్మీనరసయ్య, కడమంచి వీరస్వామి, వస్త్రం లక్ష్మణ్, ఎం.డీ.పాషా, పెండెం వెంకటేశ్వర్లు, పసుల అంజయ్య, కడమంచి సాయి, పంగ వెంకటయ్య, బుర్ర శివమల్లేష్, పురుగుల మల్లయ్య, పురుగుల తొంట మారయ్య, మహేష్, పరుశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి మైనింగ్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలి

నల్లగొండ టౌన్, మే 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సింగ్‌భట్ల గ్రామంలో శ్రీ గాయత్రి మైనింగ్ బ్లాక్ గ్రానైట్ కంపెనీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సింగ్‌భట్ల, కూతురుగూడెం, నారబోయినగూడెం, గూడపూర్ గ్రామాలకు చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కంపెనీని వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గ్రామపంచాయితీ పాలకవర్గ, వార్డు సభ్యులు, ఎంపిటిసికి సమాచారం ఇవ్వకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గాయత్రి మైనింగ్ బ్లాక్ గ్రానైట్ కంపెనీకి రహస్యంగా నివేదిక ఇచ్చిందని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మైనింగ్ కంపెనీ ఏర్పాటు వలన సదరు గ్రామాలల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గాయత్రి మైనింగ్ కంపెనీ అనుమతులను వెంటనే రదుద్ద చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాజీ జడ్పీటీసి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మళ్ల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రజలకు సరైన సమాచారం ఇవ్వకుండా మైనింగ్ కంపెనీ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని ఆరోపించారు. గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోకుండా అధికారులు పోలీసు పహారాతో మైనింగ్ కంపెనీ అనుమతి కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని ధ్వజమెత్తారు. కంపెనీ ఏర్పాటును నర్సింగ్‌భట్లతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలంతా వ్యతిరేకిస్తున్నందున ప్రభుత్వం వెంటనే అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జాకీరాతాజుద్దీన్, ముక్కమాల యాదయ్య, మాదగోని సత్తయ్య, నారబోయిన నరసింహ, కాసాని లింగస్వామి, ముక్కమల శేఖర్, తిరుమల, సత్యనారాయణ, తిరుమల రాము, ప్రవీణ్, చామకూరి అశోక్, ఓర్సు శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పండుగ సందర్భంగా అన్ని శాఖల అధికారుల సమీక్షా సమావేశం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బొడ్రాయి గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం, బోనాల పండుగ పొత్తి పోసే కార్యక్రమం, బొడ్రాయికి నీళ్ళు పోసే కార్యక్రమం ఉన్నందున ఆత్మకూరు (ఎం) గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ అధ్యక్షతన జరిగిన మండల ఉన్నత స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ .. మేజర్ గ్రామపంచాయతీలో బొడ్రాయినాభిశిల ప్రతిష్ఠాపన మహోత్సవం, గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం, భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, అందువలన జనరద్దీ ఎక్కువగా ఉండబోతున్నందున గ్రామంలో నీటి ఎద్దడిని అరికట్టేందుకు అన్ని గ్రామపంచాయతీల నీళ్ళ ట్యాంకులు, పారిశుద్ధ్య నిర్వహణకు చెత్త ట్రాక్టర్‌లు, మెడికల్ సిబ్బంది, 108 అంబులెన్స్‌లు, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పోలీసు సిబ్బంది ఏర్పాటుకు, 24 గంటల మెరుగైన విద్యుత్ సరపరా చేయాలని ఎంపీడీవో యాదగిరి, ఎస్సై మధు,మెడికల్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది, విద్యుత్ సిబ్బందిని కోరారు. స్పందించిన వీరంతా తగు అవసరాల నిమిత్తం మా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి తదనుగుణంగా తమ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, ఎంపీవో పద్మావతి, సెక్రటరి ఆనంద్, హెల్త్ డిపార్టుమెంట్ సూపర్ వైజర్ సాంబులమ్మ, ఏఎన్ఎం మమత, ఆశాకార్యకర్త సరిత, విద్యుత్ జూనియర్ లైన్‌మెన్ మురళి, మిషన్ భగీరథ సూపర్‌వైజర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ ఎమ్మెల్సీగా గోనె స్మాలన్‌రాజుకు అవకాశం కల్పించాలి

నల్లగొండ టౌన్, మే 1 ప్రభాతవార్త




క్రిస్టియన్ ఎమ్మెల్సీగా గోనె సాల్మన్‌రాజుకు అవకాశం కల్పించాలని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ అండ్ ఫాస్టర్స్ అసోసియేషన్ నిర్ణయించిందని ఫాస్టర్ ప్రదీప్ సామేల్, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేఖల భద్రాద్రి తెలిపారు. పట్టణంలోని గడియారం చౌరస్తాలో గత సెంటినరీ బాప్టిస్టు చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నామినేటెడ్ ఎమ్మెల్సీగా ప్రస్తుతం కొనసాగుతున్న క్రిస్టియన్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగిసిందని, నేడు నూతనంగా నియమించబోయే ఎమ్మెల్సీగా గోనె సాల్మన్‌రాజుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దక్షిణ తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి అన్ని మతాల వారిని గౌరవిస్తున్నారని, తాము ప్రతిపాదిస్తున్న సాల్మన్‌రాజుకు 33 జిల్లాల క్రైస్తవ సోదరులతో సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. త్వరలో హైద్రాబాద్‌లో టియుసిసిఎ లక్ష మంది క్రైస్తవ సోదరులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గోనె సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఫాస్టర్లు కెఎం మోజస్, జయప్రకాష్, జెపి ప్రభుచరణ్, దుబ్బ ఎలీషా, బిఆర్ మ్యాథ్యూస్, జేమ్స్, డీజే అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కంచుకట్ల సుభాష్‌కు ఘన సన్మానం

మర్రిగూడ, మే 1 ప్రభాతవార్త



ఫ్లోరోసిస్ సమస్యపై గత మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్‌కు ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా సోమవారం ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, సింగిల్‌విండో చైర మన్‌లు పందుల యాదయ్యగౌడ్, బాలం నర్సింహ, బచ్చు రామకృష్ణ, పందుల రాములుగౌడ్, యాదగిరి, మారగోని వెంకటయ్య, పందుల కృష్ణ, మెండు తిరుపతిరెడ్డి, మల్లెటి రవి, బూరుగు నాగరాజు, సిరపంగి శ్రీనివాస్, మహేశ్వరం సతీష్, ఈద రాములు, కుక్కడపు ముత్యాలుగౌడ్, ఆకుల రఘుమయ్యలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.


# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చీర పంకజ్ యాదవ్

నల్లగొండ టౌన్, మే 1 ప్రభాతవార్త

నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పట్టణానికి చెందిన చీర పంకజ్‌యాదవ్‌ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం జీవో జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా దొంతం ఇంద్రసేనారెడ్డి, సభ్యులుగా కందికొండ జానయ్య, చింతకింది శంకరయ్య, ఇస్లావత్ హనుమంతు, దేప అమృతారెడ్డి, సయ్యద్ ఎజాజ్, పనస శ్రీనివాస్, రొయ్య సైదులు, మల్లెబోయిన బుచ్చిబాబు, కొంద్ర స్వరూప, గడగోజు సత్యనారాయణలను నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. త్వరలో వీరు పదవీ భాద్యతల స్వీకరణకార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# మండలంలో ఘనంగా మేడే వేడుకలు

మర్రిగూడ, మే 1 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మర్రిగూడ, చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు, ఎఐటియుసి, సిపిఎం, భవన నిర్మాణ కార్మికుల సంఘం, ఆటో వర్కర్స్, పెయింట్ వర్కర్స్, గ్రామీణ హమాలీ వర్కర్స్ యూనియన్‌ల ఆధ వ్ర్యంలో వేడుకలు జరిగాయి. మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలంటూ కార్మిక చట్టాలు అమలు చేయాలని నినాదాలు చేశారు. రామిరెడ్డిపల్లిలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగాల సుధాకర్‌రావు, దళితబంధు జిల్లా డైరెక్టర్ లఫంగి నర్సింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల యాదయ్య, ఉపసర్పంచ్ కొండ మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సల్వోజ్ యాదయ్య, యూనియన్ నాయకులు పగిళ్ల వెంకటేష్, పగిలి రాజు, మొర వెంకటయ్య, వడ్డే నరసింహ, వడ్డే ముత్యాలు, పొగాకు రమేష్, అయితగోని శ్రీనివాస్, పల్లేటి జంగయ్య, నాగిళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో ఆదర్శ ఉపాధ్యాయుడికి చోటు

నిడమనూరు, మే 1 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన కుక్కడపు శ్రీనివాస్ స్థానిక ఆదర్శ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తెలుగు సాహిత్య రంగంలో విశేష కృషి చేసినందుకు గాను తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, ఎస్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన 116 ఉత్తమ కవితలను ఎంపిక చేశారు. అందులో అత్యంత ప్రతిభ కనబర్చినందుకు గాను ఏప్రిల్ 30న హైద్రాబాద్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలతో జాతీయ సాహిత్య పురస్కారం, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో పాటు కవిశ్రేష్ట బిరుదును ప్రధానం చేశారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఆయనకు అభినందనలు తెలిపారు.

# కార్మికులంతా ఐక్యంగా ఉండాలి



నల్లగొండ టౌన్, మే 1 ప్రభాతవార్త

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలో బిఆర్ఎస్‌కెవి వివిధ కార్మిక విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని సంఘ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సంఘటిత, అసంఘటిత కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే కార్మిక భవన్ ఏర్పాటుకు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో స్థల సేకరణ జరిపి కార్మిక భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, భువనగిరి దేవేందర్, అవుటా రవీందర్, వట్టిపల్లి శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, మారగోని భవాని గణేష్, యామా కవిత దయాకర్, ఆలకుంట్ల మోహన్‌బాబు, గోగుల శ్రీనివాస్‌యాదవ్, కొండూరు సత్యనారాయణ, సంధినేని జనార్ధన్‌రావు, కాసం శేఖర్, రావుల శ్రీనివాసరెడ్డి, మాంద్ర వెంకన్న, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## చికాగో అమరుల ఆశలను ముందుకు తీసుకుపోతాం : బొజ్జ చిన్న వెంకులు

కేతేపల్లి, మే 01, (ప్రభాతవార్త):


చికాగో కార్మికులు స్ఫూర్తిని ముందుకు తీసుకుపోతామని అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జచిన్న వెంకులు కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కేతేపల్లి మండలంలో వివిధ గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కేతేపల్లి మండల కేంద్రంలో జరిగిన మేడే ఉత్సవాలలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు చేసిన పనికి ఫలితం దక్కాలని 8 గంటల పని కావాలని చికాగో కార్మికులు చిందించిన రక్తంలో ముంచిన ఎర్రజెండాను ప్రపంచవ్యాప్తంగా నేడు కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆ కార్మికులు అందించిన జెండాను భుజాన మోస్తామని వారి ఆశయాలను కొనసాగిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, సీనియర్ నాయకులు బొల్ల నర్సింహారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ కుమార్, పార్టీ మండల కమిటీ సభ్యులు చెవిగోని నాగయ్య, కర్రెర బాలయ్య, జి. శ్రీనివాసులు, బాగ్యమ్మ, గుండాల లచ్చమ్మ, శ్రీపతి వెంకన్న, చెరుకు సత్తయ్య, దుర్గం నాగరాజు, చౌడయ్య, పల్లయ్య, ఆశీర్వదమ్మ, లింగయ్య, సత్తిరెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, మే 01, (ప్రభాతవార్త):

గుర్రంపోడ్ మండలంలో మేడేను పురస్కరించుకొని ప్రపంచ కార్మికులందరికి రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరూ స్వేదం చెందంకపోతే ఏ దేశమైనా ఏజాతైనా అభివృద్ధి పదాన పయనించలేదు. ఎక్కడ శ్రమకే సౌందర్యం వెల్లి విరుస్తుందో ఎక్కడ కార్మికులు సుఖసంతోషాలతో జీవనం సాగిస్తారో అక్కడ సమాజం సిరిసంపదలతో అనరాలుతుంది అని అన్నారు. కుల జాతి వర్గ బేధాలకు అతీతంగా కార్మికులందరూ ఐక్యంగా జరుపుకునే వేడుక మేడే అన్నారు. దేశాన్ని కాపాడే సైనికులు అందరికి అన్నం పెట్టే రైతులతో పాటు ఆస్థాయిలో గౌరవించవలసిన వారికి మన కార్మికులు దేశ సౌభాగ్యం కోసం ఎండనక వాననక కాలాలకు అతీతంగా నిద్రహారాలు మాని దేశం కోసం కష్టించి శ్రమించే కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు కార్మిక లోకమంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పాషాగోపాల్‌రెడ్డి తెలియజేశారు.



## మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, మే 01, (ప్రభాతవార్త):

కేతేపల్లి మండలం కొండకిందిగూడెం గ్రామానికి చెందిన కోట్ల దివ్య అనారోగ్యంతో మరణించడంతో మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డికి సన్మానం

నాగార్జునసాగర్, మే 1 (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ నందికొండ మున్సి పాలిటీ కమీషనర్ రవీందర్‌రెడ్డికి సోమవారం స్థానిక విశ్రాంత ఉపాధ్యాయులు మదిరె రాములు సీనియర్ పాత్రికేయులు కుకడాల మల్లికార్జున్‌రావు శాలువాతో మున్సి పల్ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు రాములు మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ కమీషనర్‌గా వచ్చిన రవీందర్‌రెడ్డి అంకితభావంతో తన విధులను నిర్వహిస్తూ కాలనీ వాసులకు ఏ సమస్య వచ్చిన తక్షణం స్పందిస్తూ వాటిని సులువుగా పరిష్కరిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్పతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పోటీల్లో సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభా

నాగార్జునసాగర్, మే 1 (ప్రభాతవార్త):

ఏప్రిల్ 25 నుంచి 28 వరకు డిల్లీలో జరిగిన జాతీయస్థాయి సబ్‌జూనియర్ నెట్‌బాల్ పోటీలలో సెయింట్ జోసఫ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి బాలికలు బంగారు పతకం బాలురు రజతపతకం సాధించారు అని సెయింటంట్ జోసెఫ్ పాఠశాల పిఈటి కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలలో బాలికల విభాగంలో జె.సుష్మవి రాజ్, ఎండి సభనూర్, బాలుర విభాగంలో పి.నాగరాజు నెట్‌బాల్ విజేతలను సెయింట్ జోసఫ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందరి, నల్లగొండ జిల్లా నెట్‌బాల్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, సెక్రటరీ కిరణ్‌కుమార్ అభినందించారు.



## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసిన మాజీ మండల అధ్యక్షులు రామగిరి చంద్రశేఖర్‌రావు

గుర్రంపోడ్, మే 01, (ప్రభాతవార్త):

మేడే అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా గుర్రంపోడ్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బిఆర్‌ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో జిల్లా కార్మిక విభాగం నాయకులు రామగిరి చంద్రశేఖర్ జెండా ఆవిష్కరణ కార్మిక కర్షక లోకానికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, యువజన అధ్యక్షులు కుప్ప పృథ్వీరాజ్, మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, వెలుగు జలంధర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజు, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మేడి వెంకన్న, మండల యువ నాయకులు సైదిరెడ్డి, మురళి చారి, సురేష్, నాగరాజు, కార్మికులు, కర్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

దేవరకొండ,1మే,(ప్రభాతవార్త):



మేడే కార్మిక దినోత్సవాన్ని సోమవారం పట్టణంలోని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య కార్మిక జెండాను ఆవిష్కరించారు.కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజిలి లింగయ్య, నల్ల శ్రీను, బూడిద వెంకటేష్, సైదులు,పొట్ట తారమ్మ, అనకూరి మల్లమ్మ, సుగుణ , శారద,శ్రావణి, వెంకటమ్మ, యశోద, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

నిడమనూరు, మే 1 (ప్రభాతవార్త

మండల కేంద్రంలో భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి హాజరైన భవన నిర్మాణ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, దొడ్డ వేణు, బొజ్జ ఏసు, గవిని వెంకన్న, గోగుల సైదులు, దొడ్డ కోటేష్, మీరా, నాగరాజు, సైదులు, సురేందర్, బొజ్జ వెంకన్న, దేవరకొండ సోమయ్య, రంగయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

నాంపల్లి, మే 1 (ప్రభాతవార్త

ప్రొబేషన్ పూర్తి అయిన తమను రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గత నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెకు సోమవారం కాంగ్రెస్ పార్టీ తమ మద్దతును తెలిపింది. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐకెపి విఓఏలను క్రమబద్ధికరించాలి

కాడింగి వీరభద్రమ్, మండల ఐకెపి విఓఏల ప్రధాన కార్యదర్శి



కేతేపల్లి, మే 01, ప్రభాతవార్త: గ్రామీణాభివృద్ధి శాఖలో పని చేస్తున్న ఐకెపి విఓఏలు గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్నాము. మేము రూ. 500 నుండి ఇప్పటి వరకు రూ. 3900లతో మరియు జీతంతో కుటుంబ పోషణకు భారంగా మారి విఓఏలము ఇబ్బందులకు గురి అవుతున్నాము. విఓఏల సమ్మె 15వ రోజుకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్రం వస్తే మన విఓఏల బ్రతుకులు మారుతాయని అనుకుంటే నీళ్ళమీద హామీలు లాగానే మిగిలిపోయింది. సెర్ప్ సంస్థలో క్షేత్రస్థాయిలో పని చేసే విఓఏలు కీలక పాత్ర పోషిస్తున్నాము. అలాంటిది బిఆర్‌ఎస్ ప్రభుత్వం విఓఏలని చూడకుండా మాతోని వెట్టిచాకిరి చేయిస్తున్నారు. మార్చి 18వ తేదిన సెర్ప్ ఉద్యోగులను క్రమబద్ధికరిస్తూ తీసుకవచ్చిన జీవోలో విఓఏలకు స్థానం లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి మా తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న విఓఏల సమస్యల్ని తీర్చాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఐకెపి విఓఏల పోరాటాన్ని ఉధృతం చేస్తారని డిమాండ్ చేశారు.

## ముస్లింలు ఉమ్రా యాత్రను దర్శించడం ఎంతో గొప్పది

నల్లగొండ టౌన్, మే 01, (ప్రభాతవార్త):



ముస్లింలు ఉమ్రా యాత్రను దర్శించడం ఎంతో గొప్పదని తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విక్రముల అన్నారు. సోమవారం మదీనా మజీద్ నుంచి ఇమ్రా యాత్రను ప్రారంభించి మాట్లాడారు. ఈ యాత్ర 15రోజులు జరుగుతుందని ఏడు రోజులు మక్కాలో, మరో ఏడు రోజులు మదీనాలో జరుగుతుందన్నారు. ఈ యాత్రను దర్శించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో మౌలానా అబ్దుల్ బషీర్, డాక్టర్ ఏఏఖాన్, హాశం, మోహితుల్లా, జమాల్‌ఖాద్రి, మజీద్, జాఫర్, అశ్వక్, నిజాం, ఫరీద్ మదీనా మసీద్ ప్రెసిడెంట్ గఫార్, వైస్ ప్రెసిడెంట్ జానీ, డాక్టర్ ఇనేహీద్ ఖాన్, సోహెల్, అబ్దుల్ మాలిక్, ఫైజాన్ మా జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తాత మా అమ్మను రెగ్యులర్ చేసి కుటుంబాన్ని ఆదుకోండి

తుంగతుర్తి 01 ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మెలో ఓ చిన్నారి తన అమ్మతో ఓ.. కెసిఆర్ తాత మా అమ్మను రెగ్యులర్ చేసి కుటుంబానికి భరోసా ఇవ్వండి అంటూ ప్లెక్సితో ఆ చిన్నారి సమ్మెలో కూర్చున్న తీరును పలువురిని ఆకర్షించింది. దీంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలని ఆశించి రాష్ట్ర ముఖ్యమంత్రి 2019లో డిఎస్సీ ప్రాతిపదికన 9350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో పాటు గ్రామ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేశామని అన్నారు. జాతీయస్థాయిలో అవార్డులు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం మమ్మల్ని గుర్తించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కుటుంబాలతో సహా నిరసన దీక్ష చేపట్టి వినూత్నంగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల మండల సంఘం అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు వెంకట్‌లక్ష్మి, కోశాధికారి కృష్ణ, శేఖర్, శ్రీధర్, నవీన్, జ్యోతి, సురేష్, లింగ, దత్తు, బీమారెడ్డి, శ్రీకాంత్, శ్వేత, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

శాలిగౌరారం 01 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెర్క కొండారం గ్రామంలో బైరెడ్డి సుధాకర్‌రెడ్డి సాగు చేసిన బొబ్బర పంటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు. సోమవారం రైతు వేసిన బొబ్బర పంట వంద రోజులైన పూత, కాత లేదనే విషయం తెలియజేయగా శాస్త్రవేత్తలు పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ పంట యొక్క నమూనాలు సేకరించి ల్యాబ్‌నందు పరిశీలించి పూత మరియు కాత రాకపోవడానికి గల కారణము తుది నివేదిక వ్యవసాయ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాములమ్మ, డాక్టర్ పల్లవి, మండల వ్యవసాయ అధికారిణి సౌమ్యశృతి, ఏఆర్ఓ రమ్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లిలో ఘనంగా మేడే

హాలియా, ప్రభాతవార్త, మే 1:



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో మేడేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కొత్తపల్లి మెయిన్ సెంటర్‌లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, సీపీఎం మండల నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డిలు జెండాను అవిష్కరించారు. అనంతరం కార్మికులకు మేడే శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల అధయక్షులు గార్లపాటి ప్రసాద్‌మాదిగ, కొత్తపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బూడిద కరుణాకర్, ఉప అధ్యక్షులు వూర శంకర్, ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్, పెరిక వెంకటయ్య, సీనియర్ నాయకులు ఊర ఏసు, పల్లేటి నాగరాజు, వూర రమేష్, కనకరాజు రామాంజి, గార్లపాటి అజయ్, వూర శివ, బూడిద రాంచంద్రు, బూడిద నాగరాజు, వూర వెంకటయ్య, మోటమర్రి వెంకటయ్య, బూడిద వెంకటేశ్వర్లు, బూడిద కిరణ్, నర్సింగ్ సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి

తుంగతుర్తి 01 ప్రభాతవార్త



ఆచార సాంప్రదాయాల పరంగా నిర్వహించే పండుగలు మనలో ఆధ్యాత్మిక చింతనకు పెంపొందించడంలో దోహదపడతాయని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో యాదవుల కుల సంఘం దేవత అయిన గంగ దేవమ్మ మల్లన్న పండుగలను పురస్కరించుకోని దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డోలుని చేత పట్టి డోలు కొడుతూ యాదవుల్లో జోష్ నింపారు. దేవస్థానానికి ప్రహరీ అడగగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, గోపగాని రమేష్, బండరామారం గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ఉప్పలయ్య, యాదగిరి, యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులకు అండదండా ఎర్రజెండా



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, సిపిఎం, ఏఐటియుసి ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో అరుణ పతాకాలను ఆవిష్కరించారు. మేడే కార్యక్రమంలో మునుగోడు మాజి ఎమెమల్యే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, సహాయ కార్యదర్శులు ఆరెకంటి రాదాకృష్ణ, పల్లపు లక్ష్మయ్య, ఏఐటియుసి నాయకులు వెంకటేశ్వర్లు, శేఖరాచారి, మహిళా సమాఖ్య నాయకురాలు కొలుకులపల్లి రాధిక, గుండ్లపలనఇల ఇద్దిరాములు, అమృతచారి, గణేష్; వంశి, రాజు, బ్రహ్మచారి, వింజమూరు నరసింహ, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి రైస్‌మిల్‌ను సందర్శించిన అడిషినల్ కలెక్టర్

హాలియా, ప్రభాతవార్త, మే 1:



అనుముల మండలం హజారీగూడెం స్టేజీ వద్ద ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి రైస్‌మిల్‌ను జిల్లా అడిషినల్ కలెక్టర్ భాస్కర్‌రావు సందర్శించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎస్, ఓపిఎస్‌ల నిరవధిక సమ్మెకు ఆదర్శ మిషన్ భగీరథ కార్మికుల మద్దతు

నూతనకల్ 01 ప్రభాతవార్త



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొబెషనరి పీరియడ్ పూర్తయిన సందర్భంగా వారిని రెగ్యులరైజేషన్ చేయాలని గత నాలుగు రోజుల నుండి సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సోమవారం ఆదర్శ మిషన్ భగీరథ కార్మికులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తయిన నాలుగు సంవత్సరాల ప్రొబెషనరీ కాలాన్ని సర్వీస్ కాంగా గుర్తించాలని ఓపిఎస్‌లను జెపిఎస్‌లుగా కన్వర్టు చేయాలని విధి నిర్వహణలో మరణించిన జెపిఎస్, ఓపిఎస్ కుటుంబాలకు ఆర్థికసాయం చేసి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు, ఉమేష్, వెంకట్‌రెడ్డి, వెంకన్న, మధుసుదన్‌రెడ్డి, శ్రీనాథ్, వినోద, శృతి, సత్యవతి, ఆదర్శ మిషన్ భగీరథ కార్మికులు రమేష్, చంద్రయ్య, గోపాల్, రాజు, లక్ష్మణ్, ఉపేందర్, మహేష్, రామకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, మే 1:



రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పక్షపాతి అని కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలో బీఆర్‌ఎస్ కెవీ అధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఖర్యలీలో అయన పాల్గొని మాట్లాడారు. అనంతరం హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో మేడే సందర్భంగా కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాక్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, అడుపు రామలింగయ్య, కౌన్సిలర్లు, కోఅప్షన్ మెంబర్లు, సర్పంచ్‌లు, మార్కెట్ డైరెక్టర్లు, అనుబంధ సంఘ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ప్రజల సంక్షేమ పార్టీ

చింతపల్లి,1మే,ప్రభాతవార్త:



బిఆర్‌ఎస్‌ప్రజల సంక్షేమ పార్టీ అని, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని చింతపల్లి బిఆర్‌ఎస్ మండల పాఈర్ట అధ్యక్షుడు కిష్టరాయినిపల్లి సర్పంచ్ దొంతం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలం కిష్టరాయినిపల్లి గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన పోలె ముత్తయ్య , ఏర్పుల హరికృష్ణ బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి చంద్రశేఖర్‌రెడ్డి గులాబి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రహరీ గోడ తన సొంత ఖర్చులతో నిర్మించనుండగా సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నూకలభూషణ్, నాయకలు బాలగోని శ్రీను, ఎటెల్లి జంగయ్య, మేతరి అరుణ్; యాదయ్య మోర శ్రీశైలం, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యంగా కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాలి

## - మేడేలో సిపిఎం నేతల పిలుపు

**నేరేడుచర్లటౌన్ మే 1 ప్రభాతవార్త**



కార్మికులు ఐక్యంగా కార్మిక చట్టాలను పరిరక్షించు కోవాలని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్ పిలుపునిచ్చారు. సోమవారం మేడే సందర్భంగా సిఐటియు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అరిబండి కార్యాలయం నుండి భారీ ర్యాలీని అన్ని ప్రధానవీధుల్లో ప్రదర్శించి అనంతరం ప్రధాన కూడలి వద్ద నిర్వహించిన సభలో మాట్లాడుతూ చికాగో నగరంలో కార్మికుల రక్తతర్పణంతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాపాడుకోవాలన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డునిధులు దారి మళ్లిస్తున్నారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్‌లుగా మార్చాలని చట్టం తీసుకువచ్చారని అన్నారు. పట్టణంలోని కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం సిపిఎంపార్టీ పోరాడుతుంద ని, గతంలో స్థానిక ఎన్‌టిఆర్‌నగర్, రాజీవ్‌నగర్‌లలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లపట్టాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సిపిఎంనాయ కులు కుంకు తిరపతయ్య, ఆనగంటి మీనయ్య, పాతూరి శ్రీను, ఎడ్ల సైదులు, ఎస్.కె.హఫీజ్, మొగిలిచర్ల రుద్రమ్మ, కుంకు ఆదిలక్ష్మి, కృష్ణవేణి, తాడోజు శ్రీను, నాగమ్మ, బొల్లేపల్లి శ్రీను, భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు నిర్వహించాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

**నేరేడుచర్లటౌన్ మే 1 ప్రభాతవార్త**



చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం నేరేడుచర్లలో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కార్మికులు ప్రాణాలర్పించి సాధించుకున్న 44 కార్మిక చట్టా లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 చట్టాలుగా చేసి కార్మికులను బానిసలుగా చేసే కుట్రను తిప్పి కొట్టేందుకు మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపనిచ్చారు. దేశ సంపదను కార్పోరేట్ రంగాలకు దోచిపెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్మికులను, ప్రజలను మరింత చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ ర్యాలీలో సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మహిళ సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, పసుపులేటి రామ్మూర్తి, కొండా అంజయ్య,ఎల్లబోయిన వెంకన్న, ఎస్.కె.మదార్ తదితరులు

---

# కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్ మే 1 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 24వ వార్డులో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగాహాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి కంటిపరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్య క్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గ్రామాలలో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సిఎం కెసిఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరికీ అధికారులు, నేతలు ఇంటికి వెళ్లి ఈ కార్య క్రమం దగ్గరకు తీసుకొచ్చి పరీక్షలు చేయాలన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులు, కళ్లజోళ్లు అలాగే అవసరం అయిన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కౌన్సిలర్ గుంజ భవాని, యడ్ల విజయ్, ఇందిరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**హుజూర్‌నగర్‌టౌన్ మే 1 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని 24వ వార్డుకు చెందిన బాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బాధిత కుటుంబాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ రూ.5వేలు, 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య రూ.3 వేలు, బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలమ్మ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్, ఒర్సు వెంకన్న, పల్లపు నరసింహారావు,గుంజ నాగార్జున, చల్లా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

**మేళ్ళచెరువు మే 1 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని సిమెంట్ పరిశ్రమలలో సోమవారం కార్మిక సంఘాల సారథ్యంలో మేడేఉత్సవాలు, ర్యాలీలు, పతాకా విష్కరణ కార్య క్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలలో సిఐటియు, సిపిఎం జిల్లా నాయకులు వట్టెపు సైదులు మాట్లాడుతూ పరిశ్రమల యజమానులు, ప్రభుత్వాలు, కార్మికుల కుటుంబాలకు అన్ని విధాలా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమాలలో ఆదినారాయణ, బాబా, సలీం, శంకర్, స్వామి, వెంకటేశ్వర్లు, అచ్యుతరావు, పెద్దసంఖ్యలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




---

# మై హోంకు బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు

**మేళ్ళచెరువు మే 1 ప్రభాతవార్త**



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ పరిశ్రమకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికశాఖ నుంచి బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు అందజేశారు. హైద్రాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమాలలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రాణి కుముదిని చేతుల మీదుగా మై హోం జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావుకు బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమలో జరిగినకార్మిక ఉద్యోగ సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు దక్కిన సందర్భంగాహర్షం వ్యక్తం చేస్తూ కార్మికులకు, ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. తదుపరి ప్రతి ఒక్కరికి స్వీట్ పాకెట్లు అందజేశారు. ఈ కార్య క్రమాలలో పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**అర్వపల్లి 01 ప్రభాతవార్త**

నేడు మండల పరిధిలోని తిమ్మాపురం, అడివెంల, కుంచమర్తి, రామన్నగూడెం, వేల్పుచర్ల గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం 33 కెవి లైన్ కింద ఉన్న చెట్లను నరికే కార్యక్రమం ఉన్నందున విద్యుత్ అంతరాయం కలుగును అన్నారు. మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

**నాగారం 01 ప్రభాతవార్త**



అమెరికా, చికాగో కార్మిక అమరవీరులను స్మరిస్తూ జరిపే మేడే వేడుకలు సోమవారం నాగారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిపిఎం తాపీ మేస్త్రీలు, హమాలి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం మాట్లాడుతూ కార్మికుల పని దినాలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రపంచ కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మేడేను పురస్కరించుకోని సిపిఎం మండల కార్యదర్శి కడియం కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి డివిజన్ నాయకులు సంపేట కాశయ్య జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, లింగయ్య, భిక్షం, సుదర్శన్, రాజ్‌కుమార్, ధనుంజయ, శ్రీను, లింగస్వామి, వెంకన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## : అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అందించిన వినతులు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పని గంటల కోసమే కోట్లాడి సాధించుకున్నదే మేడే

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



అమెరికా, చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినాల కోసం పోట్లాడి సాధించుకున్నదే మేడే అని తుంతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మున్సిపాల్టీ కేంద్రంలో బిఆర్ఎస్ కెవి ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగురవేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మేడేను కార్మికలు ఘనంగా నిర్వహించుకుంటున్నారని చెప్పారు. భారతదేశంలో బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం కార్మికులకు ఇతర వర్గాలకు చట్టబద్ధంగా హక్కులు కల్పించారని చెప్పారు. కనీస వేతనం కోసం పోట్లాడేదే రాజ్యాంగం ప్రకారమేనని ఆయన గుర్తు చేశారు. అసంఘటిత కార్మికులకు భీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని కుటుంబ యజమాని చనిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని అవకాశాలను ఆ కుటుంబానికి దక్కే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కెవి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, కౌన్సిలర్ శ్రీలత, ప్రియలత, వివిధ సంఘాల కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో :**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మేడే వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కన్వీనర్ ఉప్పలయ్య కార్మిక జెండాను ఎగురవేశారు.

తోపుడు బండ్ల ఆధ్వర్యంలో :

తిరుమలగిరి మండల కేంద్రంలో తోపుడు బండ్ల సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పొడిశెట్టి యాదగిరి జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు ఆనాడు సాధించుకున్న ఈ కార్మికుల డే ను మేడేగా జరుపుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తోపుడు బండ్ల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**హమాలీ సంఘం ఆధ్వర్యంలో :**



తిరుమలగిరి మార్కెటుఖ్ యార్డు వద్ద హమాలీలు, దడువాయిలు, గుమాస్తాల ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగురవేశారు. పలువురు మాట్లాడుతూ పని దినాల కోసం పోరాడి సాధించుకున్నదే మేడే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లా నాయకులు సోమన్న, కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో :**

సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి జెండా ఎగురవేసి అనంతరం ఆయన మాట్లడుతూ కార్మికల పోరాడి సాధించుకున్న ఈరోజును మేడేగా కార్మికులందరూ ఈ రోజును ఎంతో ఉత్సవంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్బాల్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదు

శాలిగౌరారం 01 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేని పక్షంలో సమ్మెను ఇదేవిధంగా కొనసాగిస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు చిట్టిపల్లి అశోక్ పేర్కొన్నారు. సోమవారం 4వ రోజు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో నియమితులమైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను 2022లో రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి మాట తప్పారని అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, సయ్యద్ జాను, వెంకన్న, అంజలి, శ్రీకాంత్, రవితేజ, మహేష్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం



హాలియా, ప్రభాతవార్త, మే 1:

రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియా మార్కెట్ కమిటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై మిల్లర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా అడిషినల్ కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. రైతు సంక్షేమమే పరమావదిగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ధాన్యం కొనుగోలులో కేంద్రం విపక్షపూరితంగా వ్యవహారించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. అగకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరూ అందోలన చెందాల్సిన అవసరం లేదన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో స్రుత్త రబీలో 90వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా అని ప్రస్తుతం రైతుల నుంచి 54వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, మిగిలిన ధాన్యాన్ని మరో పది రోజుల్లో పూర్తిగా కొఉగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను అదేశించారు. రైతు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వమే కొఉగోలు చేస్తుందని అందుకు అధికారులు, మిల్లర్లు, రైతులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్లు విరిగనేని అంజయ్య, జయంరాంనాయక్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్‌లు గుంటుక వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్లు గుండెబోయిన వెంకన్న, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పేలపూడి బాలకృష్ణ, వివిధ మండలాల తహసల్దార్లు, అగ్రికల్చర్ ఏడీలు, ఏవలు, పీఎస్‌సీఎస్సీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో ఘనంగా ప్రపంచ దినోత్సవ వేడుకలు

## -మేడే స్పూర్తితో శ్రామిక రాజ్యాధికారం సాధిద్దాం

భువనగిరి, ప్రభాతవార్త :

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కార్మికులు మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని మండల కేంద్రాలలో సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, టీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు మేడే జెండాలు ఎగురవేసి కార్మిక హక్కుల కోసం కష్టానికి గుర్తింపు మేడే అని పని కోసం జరిగిన మొదటి తిరుగుబాటే మేడే అని వక్తలు పేర్కొన్నారు. కరంగం వ్యవసాయ రంగం రైతాంగాన్ని ప్రగతికి మూల స్థంభాలైన కష్టంతో సంపాదన సృష్టినే ఆదాని, అంబానీలకు కేంద్ర ప్రభుత్వం దారాదత్తం చేస్తుందని, కార్మిక నాయకులు ఆరోపించారు. దేశం అభివృద్ధి చెందాలంటే మెజార్టీ ప్రజల అబివృద్ధి, దేశాభివృద్ధి అని కొద్దిమంది చేతుల్లో ఉన్న సంపద అంతా వికేంద్రీకరణ జరగాలని, లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో శ్రమజీవుల రాజ్యాధికారం కోసం పాటుపడతామని నాయకులు హెచ్చరించారు. దేశంలో ఇప్పటికి ఉద్యోగ భద్రత కార్మికులకు కల్పించకపోవడం చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. మేకింగ్ ఇండియా అని ముసుగులో విదేశీ పెట్టుబడుల చెరబాటు పూనుకొని కార్మిక లోకానికి సాంఘీక భద్రత లేకుండా పోయిందని ప్రభుత్వాలు, కార్మికుల హక్కులను వర్తింపజేసి ఉద్యోగ భద్రత కల్పించినట్లయితే రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మిక లోకం తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

**-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో**

సీపీఐ అనుబంధం కార్మిక సంఘమైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు పట్టణంలో బైక్ ర్యాలీ, ఆటో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి హక్కులకై పోరాటం చేద్దాం అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇలర ప్రజాప్రతినిధుల జీతాలు సౌకర్యాలు పెంచుకోవడానికి ఎలాంటి కమిటీలు అవసరం లేదు కానీ 35 సంవత్సరాలు పనిచేసిన కార్మికునికి న్యాయమైన పెన్షన్ నిరాకరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కార్మికులను బిజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని మేడే స్పూర్తితో సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని కూడా హరించి పారిశ్రామికవేత్తల నిర్ణయానికి వదిలేసి కార్మిక వర్గాన్ని దోపిడి చేసిందని శ్రీరాములు విమర్శించారు. అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల అంతం చేయాలని,అందుకు కార్మిక



లోకమంతా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు దేశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అద్యక్షులు అభిలాష్, పార్టీ నాయకులు చింతల మల్లేశం, ఎండీ ఆవాయ, ఏర్పుల వెంకటేశం, చప్పర్ సత్తయ్య, నరసయ్య, దండు శాంతమ్మతల్లి పాల్గొన్నారు.

**-సీఐటీయూ ఆధ్వర్యంలో**

సీపీయం అనుబంధ కార్మిక సంఘమైన సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించిన నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో దాసరి పాండు మాట్లాడుతూ .. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, వాటిని సాధించుకోవడానికి కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.